304248

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడఎడిషన్ మాత్రం (ఆదివారపుసంచికతోనూ)

	పేపెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

ఉదయం *** విజయవాడ గురువారం 1 2 1973 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 292, 6 పుటలు వెల 16 పైసలు పోస్టేజ్ జెడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు



సత్వరమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం

అన్ని సమస్యలకు ఉత్తమ పరిష్కారం



"మన కేంద్రప్రభుత్వం జనాభా సమస్య పరిష్కరిస్తున్నదా లేక తుల్కీనమస్య పరిష్కరిస్తున్నదా!"

శ్రీ శంకరగిరికి విజయవాడలో ప్రజా ప్రతినిధుల వివరణ

రాజీప్రతిపాదనలు శాశ్వతపరిష్కారసాధనకు దారితీయవని స్పష్టీకరణ

విజయవాడ, జనవరి 31 :

పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరిని, నేడిచ్చట కలుసుకున్న ఆంధ్ర కాంగ్రెస్ వాదులు, ప్రజా ప్రతినిధులు యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలవారు, సత్వరమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ఒక్కటే ఆంధ్ర ప్రజలకు సంతృప్తి పరచగలదన్న ఏకాభిప్రాయాన్ని నొక్కి వక్కాణించారు.

గత పదహారు సంవత్సరాల అనుభవం దృష్ట్యా, ఏవో కొన్ని సర్దుబాట్లతో సమైక్య రాష్ట్రాన్ని కొనసాగించ జేయడాన్ని ప్రయత్నించడంవల్ల, దుష్పరిణామాలు ఇంకా సంభవించగలవే కాని, ప్రజా శ్రేయస్సుకు, ప్రశాంతతకు సహాయపడవని కూడా వీరు స్పష్టంచేశారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేస్తే, రాజధాని విషయమై సర్కార్లు—రాయలసీమ విభేదాలు రాగలవన్న వాదనతో వీలికలు రెచ్చగొట్టే ప్రయత్నం కేంద్రం చేయరాదని కొందరు హెచ్చరించారు.

వీరు చెప్పినదంతా శ్రద్ధగా ఆలకించిన శ్రీ శంకరగిరి, తాను విన్న ఈ అభిప్రాయాలన్నీ తు. చ. తప్పకుండా కేంద్ర నాయకులకు అందజేయగలమని, ఆ విషయంలోనీమాత్రం అనుమానాలకు ఆస్కారంలేదని హామీ ఇచ్చారు.

శ్రీ శంకరగిరి నేటి మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి వస్తూనే జిల్లా పరిషత్ గెస్టుహౌస్‌లోని కాకాని స్మారక మందిరం సందర్శించి, స్వర్గీయ నాయకునికి పుష్పాంజలి ఘటించి ఆ వెంటనేఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణసమితి కోశాధికారి అయిన, మాజీ మంత్రి అయిన శ్రీ మూర్తిరాజును కలుసుకునే నిమిత్తం ప్రక్కనేగల గదిలోకి వెళ్లారు. శ్రీ మూర్తిరాజు కూడా అప్పుడే భోజనానికి కూర్చున్నవారు త్వరత్వరగా ముగించుకొని, శ్రీ గిరిని కలుసునేటందుకు వచ్చారు. వారిరువురు కొంత తడవురహస్యంగా సమావేశమైనారు.

శ్రీ శంకరగిరిని కెనాల్ గెస్ట్‌హౌస్‌లో నేటి మధ్యాహ్నం శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, కాకాని రామమోహనరావు, అక్కినేని భాస్కరరావు, కంచర్ల సూర్యప్రకాశరావు, పాలగుడు వెంకట్రావు, "కాకాని బ్రిగేడ్"కు చెందిన కొంతమంది విద్యార్థులు, యువకులు, శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ప్రభృతులు కలుసుకున్నారు.

పార్లమెంటుకు ఆంధ్ర ప్రాంత స్థితిపై నివేదన

శ్రీ శంకరగిరి హామీ

విజయవాడ, జనవరి 31 :

"దేశంలోప్రజాస్వామ్యమున్నదని, దానివిరక్షణకు పార్లమెంటుఉన్నది. పార్లమెంటు సమావేశాలుఫిబ్రవరినెలమూడోవారంలోప్రారంభమైనప్పుడు తాము యీ ఆంధ్ర పర్యటనలో సంగ్రహించిన నిజవాస్తవాలను" ఎరుకపరచగలమని, "ఏక సభ్యసంఘం"గా ఆంధ్రలో పర్యటిస్తున్న రాష్ట్రపతి కుమారుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ శంకరగిరి, ఆయన వర్ణించారు.

'ప్రధాని వైఖరి' శ్రీ శంకరగిరి భావనలో ప్రధాని "ఎవ్వరికీ" శత్రువులుగాని ఏ వైఖరికి విరుద్ధంగా వ్యవహరించాలని కృతనిశ్చయం చేసుకుని కూర్చొన్నవారుగాని గాదు. రాష్ట్రంలో ఉద్యమం చల్లారిపోతే లేదా, చర్చల నిమిత్తం "శాంతియుత" వాతావరణం అనేది ఏర్పడినదరిమిలా ప్రధాని ప్రజలవేర్పాటు కోరికను మన్నించదు అన్న భయం కలదన్న విషయాన్ని ఆయన దృష్టికి తేగా శ్రీ శంకరగిరి యీ క్లిష్టమైన ప్రశ్నకు కష్టమైన సమాధానంయిచ్చారు. తేలంలో "ప్రజాస్వామ్యమున్నది" ప్రజల మాటను అమలు చేసే పార్లమెంటున్నది"

రాష్ట్రపతి విజ్ఞప్తి తర్వాత ....

రాష్ట్రపతి శ్రీ గిరి ఆంధ్ర దేశంలో

(మిగత 5 వ పేజీలో

రాజధానిలోని శాసనసభ్యుల సమావేశాలు

హైదరాబాద్, జనవరి 31: తెలంగాణా ప్రాంతం కాంగ్రెస్ పక్ష శాసన సభ్యులు నేటి మధ్యాహ్నం గ్రీన్‌లాండ్స్ అతిథి భవన్‌లో సమావేశమై ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు.

రాయలసీమ కాంగ్రెస్ పక్ష సభ్యులు, రాజధానిలో వున్నవారు నేటి రాత్రి సమావేశమై ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు.

కోస్తా ప్రాంతం వారైన శ్రీ భాట్టం, శ్రీ మండలి ప్రభృతులు కొందరు నిన్న రాత్రి ఢిల్లీ వెళ్లిన విషయం పాటకులకు విదితమే.

విజయవాడ "ఆకాశవాణి" ప్రసారాలు బంద్

పికెటర్ల ఉధృతి ఫలితం: స్టూడియోల ముందు స్త్రీల నిరాహారదీక్ష

విజయవాడ, జనవరి 31 : విజయవాడ ఆకాశవాణి ఎదుట మూడు రోజులుగా జరుగుతూన్న పికిటింగ్ ఉధృతి నేడు చాలా ఎక్కువైంది. ఫలితంగా నేటి ఉదయం నుంచిఆకాశవాణి విజయవాడ 'ఏ' కేంద్రం ప్రసారాలు బంధైనాయి. హైదరాబాద్ కేంద్రం కార్యక్రమాలను ఆకాశవాణి విజయవాడ మీటర్ మీద కూడా రిలే చేశారు.

ఇదిలా ఉండగా నేటి ఉదయం నుంచి లోపల 'రేయింబవళ్లు బందీలుగా' ఉండి పనిచేస్తున్న యింజనీరింగ్ సిబ్బందిని కూడా వెలుపలికి రావాలి అని పట్టుబడుతూ సమీప గ్రామాలైన ప్రసాదంపాడు, ఎనికేపాడు, మున్నగు వాటికి చెందిన స్త్రీ సత్యాగ్రహులు 'ఉపవాస దీక్ష' బూని స్టుడియోల బయట కూర్చున్నారు.

నేటి ఉదయం 6 గంటల నుంచి వివిధ భారతి ఛానల్ మీద హైదరాబాద్ కార్యక్రమాలను "రిలే" ప్రసారం చేశారు. 7 గంటలనుంచి మధ్యాహ్నం వరకు "వివిధ భారతి" కార్యక్రమాలు కొనసాగించారు కాని, ఒంటిగంట ప్రాంతంలో ఆందోళనకారులు రేడియోస్టేషన్ స్టుడియోల ఆవరణలో గల విద్యుత్ సరఫరాకు "ఫ్యూజ్"లను తీసివేయటం ద్వారా అంతరాయం కలిగించటంతో విజయవాడ "బి"కూడా మూగపోయింది.

"ఉద్యమకారులు" గత రాత్రి బందరు రోడ్డుపైగల టెలిఫోన్ కేబిన్ బాక్సును దగ్ధం చేశారు. దీంతో యీ ప్రాంతంలో గలరేడియో స్టేషన్ మొదట అధికారుల యిళ్లకు టెలిఫోన్ సౌకర్యం పూర్తిగా నాశనమై పోయింది. ప్రస్తుతం ట్రాన్స్‌మిషన్ కేంద్రంలో కూడా కేవలం రేడియో మార్గం తప్ప వేరే కమ్యూనికేషన్ లేదు. అక్కడ కూడా యింజనీర్‌లు బందీలై ఉన్నారు.

పరిస్థితి నేటి ఉదయం ఆకాశవాణిఒక్కటే గాక రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తంగా ఉంది.

ఆకాశవాణి వద్ద ఉదయం మెడికల్ విద్యార్థులు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లు సహా కొంత మందిని పోలీసులు లారీలలో ఎక్కించి తీసుకు వెళ్లారు. గాని, స్త్రీల బృందాలుఅక్కడే వేచి ఉన్నాయి పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

మామూలు పరిస్థితులు ఏర్పడగానే సి. ఆర్. పి. ఉపసంహరణ

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ హామీ

కర్నూలు, జనవరి 31 : మామూలు పరిస్థితులు నెలకొన్న వెంటనే సి.ఆర్. పి. ని ఉపసంహరించడం జరుగుతుందని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కల్యాణరావు నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెల్పారు.

శ్రీ కల్యాణరావు ప్రస్తుతం జిల్లాలలో పర్యటిస్తున్నారు. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిని గూర్చి ఆయన జిల్లా కలెక్టరుతోనూ, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తోనూ, ఇతర ఉన్నతాధికారులతోనూ చర్చలు జరిపారు.

ఆంధ్రలో జనవాక్య సేకరణ

శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి

హైదరాబాద్ జనవరి 31 :

పోలీసుల దమన కాండ కొనసాగుతుండగా సంక్షోభ పరిష్కారానికి అర్థవంతమైన చర్చలు జరిపేందుకు మామూలు పరిస్థితులు పునరుద్ధరించబడాలని చెప్పడం హాస్యాస్పదమైన విషయమని ఎన్. జి. ఓ. అ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో విమర్శించారు.

ఉద్యోగుల పోరాటం ప్రజా ఉద్యమంలో భాగంగా వున్నందున గవర్నర్ సలహాదారులు చేసిన విజ్ఞప్తిని ఉద్యోగులు పాటించలేదని ఆయన అన్నారు.

సంభాషణలు జరుగడానికి తగిన వాతావరణం అవసరమని, రెచ్చగొట్టే పద్ధతులను విడనాడాలని, అరెస్టులు మాని, డిటెన్యూలను విడుదల చేయాలని, సి. ఆర్. పి.ని సైన్యాన్ని ఉపసంహరించాలని, పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని ఈ చర్చలు ప్రజలలో కొంతగానైనా విశ్వాసాన్ని పునరుద్ధరించాయి వని శ్రీ శ్రీరాములు వివరించారు.

శాసన సభ్యుల అభిప్రాయాన్ని రహస్య వోటింగుద్వారా తెలుసుకుంటామని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్త వచ్చిందని ఇది అనుచితమేగాక ప్రజలను మోసం చేయడం కూడా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

గోవాలోవలె ఆంధ్రలో కూడా జనవాక్య సేకరణ జరపాలన్నారు.

దక్షిణమండల సైన్యాధికారి

చర్చలు : విశాఖపట్నం సందర్శనం

హైదరాబాదు, జనవరి 31 : దక్షిణమండల సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ వర్‌టజసింగ్, ఈ మధ్యనే కొత్తగా అధికారాన్ని స్వీకరించిన తర్వాత నేటి ఉదయం హైదరాబాద్ వచ్చి గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌ని, గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. నరీన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను గురించి సమాలోచనలు జరిపారు. ఆ తర్వాత ఆయన విమానం మీద విజయవాడకు వెళ్లివచ్చారు.

హైదరాబాద్‌లో పాల సప్లయి

హైదరాబాద్, జనవరి 31 : పాలకొరత తీవ్రంగా ఉండడంవల్ల మూడు రోజుల నుంచి పాలను రేషనింగు పద్ధతిలో ఉపయోగించడం మొదలు పెట్టాలని సెంట్రల్ డైరీ ఫార్మర్స్ యూనియన్ అధ్యక్షుడు తెలియచేస్తున్నారు. లీటరు రు. 1—24 పైసలు అరకేజీ 62 పైసలకు విక్రయిస్తారు. పసుపుపచ్చ అల్యూమినియం సీలు ఉంటుంది.

పి. పి. కొత్త ఎత్తులు : చెన్నారెడ్డి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 : మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చేపట్టిన 'మల్లింపు ఎత్తుగడలను ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్‌పోరం అధ్యక్షుడు డాక్టర్ ఎస్. చెన్నారెడ్డి విమర్శించారు.

శ్రీ నరసింహారావు కాంగ్రెసు పార్టీ లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమయ్యారని, తద్వారా కాంగ్రెసు పార్టీ ప్రతిష్ఠను, ప్రధానమంత్రి ప్రతిష్ఠను ఆంధ్రప్రదేశ్‌లో పమ్ముచేశారని ఆయన అన్నారు.

హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు ఫోరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా భూసంస్కరణలను, పట్టణఆస్తుల పరిమితిని, జలహీనవర్షాలకు సహాయపడే సాంఘిక ఆర్థిక అభ్యుదయకర కార్యక్రమాలను చేపట్టగలదని చెన్నారెడ్డి హామీ యిచ్చారు.

పులిమీద స్వారీచేసేవారిని ప్రధాన మంత్రి గాలికి విడిచిపెడతారని శ్రీ పి. వి. ఎలా అన్నారో తనకు బోధపడటంలేదని, ప్రధాన మంత్రి ప్రాపకాన్ని కలిగివున్న ఈయన ఇంత అవిశ్వాసంగా మారడం అనుచితమనిఆయన అన్నారు.

శ్రీ పి. వి. రెచ్చగొట్టే ప్రసంగాలవల్ల కాంగ్రెసు పార్టీకి ఎంతో హానికలుగుతున్నదని, ఉద్యమాన్ని సరిగా అంచనా వేయడంలో ఆయనకు అనుభవం లేక పోవడాన్ని ఆయన వైఖరి వెల్లడిస్తున్నదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఆందోళనలో పాల్గొన్నలక్షలాది ప్రజలను త్రోసివేయజాలమని తెలంగాణాలో కాంగ్రెసు వాదులు ప్రధానమంత్రి ఆర్థిక విధానాలను బలపరుస్తున్నారనిఆయన అన్నారు.

ఈ సభలో పక్కలందరూ డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన్ని బలపరచారు.

హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు పోరంకు ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు : శ్రీ భోజారెడ్డి, సభ్యులు : శ్రీయుతులు దేవదాసు, దేవదానం, డాక్టర్ ఎస్. ఎస్. లక్ష్మీనరసయ్య, ఎస్. చెన్నారెడ్డి, వీరమల్లప్ప, డి. మోహన్‌రెడ్డి, హేమారెడ్డి, బలరాం గుప్తా, పి. వెంకటరెడ్డి, పర్వతప్ప, రామారావు, శాసన సభ్యులు : ఎస్. అనంతరెడ్డి, కె. రామ్‌రెడ్డి, పి. కిషన్‌రావు, శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి, 8 మంది సమితి అధ్యక్షులు.

రాష్ట్రంలో సంక్షోభం పరిష్కారానికి

16 మంది సమైక్యవాద శాసన సభ్యులచే కొత్త పథకం ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : రాష్ట్రంలోని ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన 16 మంది సమైక్యవాద శాసనసభ్యులు నేడు కొత్త ఎంచుకున్నత పథకాన్ని ప్రతిపాదించారు.

ఆ పథకంలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి :— విద్య, వైద్యం, ఉపాధి వంటి అన్ని సౌకర్యాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజలందరికి రాష్ట్ర రాజధాని నగరంలో సమాన హక్కులు ఉండాలి. రాజధాని నగరం అదాయంలో నగరాభివృద్ధికి ఖర్చు చెట్టగా మిగిలిన మొత్తాన్ని రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలి. రక్షణలకు సంబంధించిన కాలపరిమితి 1974 మార్చి నెలాఖరులో ముగియాలి. అనాటికి తెలంగాణా ప్రాంతీయ సంఘం కూడా రద్దు కావాలి. అంతవరకు ఆంధ్ర ప్రాంతానికి కూడా ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటుచేయాలి. జూనియర్ ఇంజనీర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు సంగతి ఇదివరకటి ఉపాధికల్పన చట్టంలోగాని, పెద్దమనుషుల ఒప్పందంలోగాని లేనందువల్ల వారిని ప్రస్తుత చట్టం నుంచి మినహాయించాలి. ఆంధ్ర ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడా తగినంతగా విధులను కేటాయించాలి.

ఈ ప్రతిపాదనలు చేసినవారిలో శ్రీయుతులు కాజ రామనాథం, కె. సోమేశ్వరరావు, డి. రామారావు, ఎం. వి. కృష్ణారావు మాజీ మంత్రి, శ్రీమతి టి. ఇ. నరోజినీఆనందబాయ్—, ఆసిఫ్‌షా, జి. వి. ఆంజనేయశర్మ, శ్రీమతి విజయరామానుజం, పి. వి. రమణ, ఎస్. పి. నాగిరెడ్డి, ఎం. తులసీదాసు, ఆర్. సీతారామయ్య, ఎం. ఎస్. వి. ప్రసాదరావు, సిహెచ్. వెంకటరత్నం, ఎం. రామచంద్రయ్య శాసనసభ్యులు, శ్రీ టి. జియ్యన్ దాసు శాసనమండలి సభ్యుడు ఉన్నారు.

ప్రత్యేకాంధ్ర సాధనకై హైదరాబాద్‌లో కార్యాచరణ సంఘం

హైదరాబాద్, జనవరి 31:ఆంధ్రప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడలన్న ఆంధ్రప్రజల వాంఛ అతి త్వరలోనే నెరవేరనున్నదని శాసన సభ్యుల రాజీనామాలను ఢిల్లీలో కేంద్ర నాయకులకు అందజేసి వచ్చిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపక్షం ఉప నాయకుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

ఈ విషయాన్ని జంటనగరాల ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ ఈదుల బలరామరెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. నిన్న రాజధానిలో ఏర్పాటు చేసిన జంటనగరాల ఆంధ్ర ప్రముఖుల సభలో ప్రసంగిస్తూ, శ్రీ దశరథ రామరెడ్డి పై మాట అన్నట్లు శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు జంటనగరాలఆంధ్ర పౌరులు ప్రశాంతంగా తమకు తోచిన రీతిన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని బలపరచాలని శ్రీ దశరథరామరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మాజీ న్యాయశాఖమంత్రి శ్రీ పి. బసిరెడ్డి ప్రసంగిస్తూ ఉద్యమంలో ఎన్. జి. ఓ. అ పాత్రను కొనియాడి, ఉద్యమ నాయకులు వారికి త్వరలోనే తగు రీతిన సహాయపడగలరని హామీ యిచ్చారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ జి. విష్ణుమూర్తి, శ్రీ నంబూరి దుర్వాసమహర్షి, ఆర్. వి. శర్మ, వై. ప్రభాకరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్‌ను వెంటనే రెండురాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది.

శ్రీ విష్ణుమూర్తి కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడుగా, శ్రీ దూర్వాసమహర్షి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

జంటనగరాలలోని పెక్కు మంది ఆంధ్ర ప్రముఖులు ఈ సభకు హాజరైనారని శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు.

బ్రహ్మానందరెడ్డితో పి. వి. చర్చలు

హైదరాబాద్, జనవరి 31 : మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని నిన్న ఇక్కడ కొద్ది సేపు కలుసుకొని మాట్లాడారు.

రౌండు టేబుల్ సమావేశం ప్రతిపాదన: సి.పి.ఐ. విముఖత

న్యూఢిల్లీ, జనవరి 31 : ప్రధానమంత్రి అధ్యక్షతన నేర్పాటు ఉద్యమ నాయకులతో రవుండు టేబిల్ సమావేశం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ కమిటీ వ్యతిరేకించింది.

పార్టీ జాతీయ సమితి కార్యదర్శి శ్రీ రాజేశ్వరరెడ్డి, రాష్ట్ర కమిటీ ఉప కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్‌లు నేడిక్కడ పత్రికా వారితో మాట్లాడుతూ తమ అభీష్టాన్ని ఇతరులపై రుద్దాలని కోరుతున్న దవుర్జన్య వాదులతో సంభాషణలు జరిపే ప్రశ్న లేదని అన్నారు.

మనదేశం సోషలిజం, శాంతి, అభ్యుదయ మార్గాన ముందుకుపోవాలనుకుంటేరాష్ట్రాన్ని విభజించాలన్న ఈ మితవాదశక్తుల కుట్రను వోడించాలని వీరు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమైక్యవాదులు తమ వాదాన్ని ప్రజలకు వివరించడానికి ఎలాంటి అవరోధాలు లేకుండా అవకాశాలు కలిగించాలని వీరు కోరారు.

మద్రాసు

మద్రాసు, జనవరి 31 : ఆస్ట్రేలియా సుప్రీంకోర్టు ఫెడరల్‌జడ్జి శ్రీ పి. జోస్కే నేడు మద్రాసు హైకోర్టును సందర్శించారు.

రామగుండం వద్ద ఎరువుల గిడ్డంగి

కరీంనగర్, జనవరి 31 : రామగుండంలోని ఎరువుల కర్మాగారం వద్ద రు 30 లక్షల ఖర్చుతో యూరియాను నిల్వ చేయడానికి బృహత్తరమైన గిడ్డంగిని (సిలియో) నిర్మిస్తున్నారు. 31,500 మెట్రిక్ టన్నుల నిల్వ చేయడానికి అనువుగా భారత ఎరువుల సంస్థవారు దీనిని నిర్మింప చేయతల పెట్టారు. దాదాపు 25 వేల మందిఇంజనీర్లు, కార్మికులు, కంట్రాక్టర్లు, వగైరాలు రాత్రింబవళ్లు దీని పనిలోనిమగ్నులై ఉన్నారు.

బృహత్తరమైన రామగుండం ఎరువుల కర్మాగారం ఖర్చు రు94 కోట్లు. బొగ్గుద్వారా ఎరువుల తయారీ జరుగుతుంది. కరీంనగర్ జిల్లాలకిని ఈ ప్రాజెక్టు ఉత్పాదకశక్తి (యూరియా) రోజుకు 1500 టన్నులుగా ఉంటుంది.

అమర వీరులకు శ్రద్ధాంజలి!

పవిత్రమైన ఆశయసాధన కోసం తమ అశువులనే అర్పించిన అమరజీవుల ఆత్మకు శాంతి కలుగాలనీ వారి ఆశయం నెరవేరాలనీ కోరుకుంటూ వారి కుటుంబాలకు నా సానుభూతి చిహ్నంగా చందమామ కో మూటపోగు అన్నట్లు 5,000/- మా కుటుంబ సభ్యుల తరఫున విరాళముగా ప్రకటిస్తున్నాను.

అశ్రుతర్పణాలతో
సారోజినీదేవి..

—Gems

కేంద్ర రాయబారులతో చర్చలు జరపరాదు

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సౌరధ్య సంఘం వారి హెచ్చరిక

విజయవాడ, జనవరి 31 : ప్రత్యేకఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అంగీకరిస్తూ రాష్ట్రపతి గాని, ప్రధానమంత్రిగాని ప్రకటన చేసేటంత వరకు, ఆంధ్రోద్యమంలో సంబంధం ఉన్న వారెవ్వరూ కేంద్రం పంపుతున్న రాయబారులతో సంప్రతింపులు జరపరాదని, అలాంటి సంప్రదింపులు ఉద్యమ లక్ష్యాలకు నష్ట దాయకమని ఆంధ్ర కేంద్ర కార్యాచరణసమితి సౌరధ్య సంఘం సమావేశమై తీర్మానించింది.

కేంద్రం రాయబారులను పంపడం ప్రజల కృష్టిని మళ్లించడానికి, అభిప్రాయ భేదాలను సృష్టించడానికి జరుగుతున్నదని వీరుఅభిప్రాయపడుతూ, ముక్కోటి ఆంధ్రుల నిర్ద్వంద్వ వాంఛ అయిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం విషయమై ఎలాంటి పేరసాలు లేవని ఇదివరకే స్పష్టం చేసిన విషయాన్ని వీరు మరల పునరుద్ఘాటన చేశారు.

ఇలా రాయబారాలకు ఉపక్రమించే ముందు రాయబారులు తమ వైఖరిని పునః పరిశీలన చేయాలని కోరారు.

సత్వరం ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసే వరకు అలాంటి రాయబారులతో ఎవ్వరూ ఆంధ్ర ప్రజల తరపున మాట్లాడరాదని, అలాంటి సంభాషణల ప్రాతిపదికపై ఆధార పడి కేంద్ర ప్రభుత్వం చేసే నిర్ణయాలునిరుపయోగం అవుతాయని, అని ఆంధ్ర ప్రజలకు బద్ధపడవని కూడా స్పష్టం చేశారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం హింసతో కూడుకొని ఉన్నదనిజరుగుతున్న ఆలోచనను ఈ సంఘం నిరాకరించింది.నిరసించింది. ఉద్యమాన్ని అప్రతిష్ట పాలుచేయటానికి రాష్ట్రపతిపాలన తర్వాత పథకం ప్రకారం జరిగిన దారుణ హత్యాకాండకు సాటిగా అక్కడక్కడా చెదురుగా జరిగిన హింసాకాండను ఉద్యమ విచ్ఛిన్న కారుల చర్యలైనట్లు తగినంత సాక్ష్యం ఉన్నదని వివరించారు.

ధాన్యాల రవాణా

మున్ముందు కొరతను నివారించుకోడానికి ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలు తరలించవారని, అయితే ఆంధ్ర తెలంగాణాల మధ్య సుహృద్భావం పెంపొందించే నిమిత్తం ఆహార ధాన్యాల రవాణాను నిలుపు చేయవల్సిని ప్రజలకు ఈ సంఘం విజ్ఞప్తి చేసింది. కేంద్రఆహార సంస్థకు లెవీ ధాన్యం ఇవ్వవద్దని మిల్లర్లను కోరుతూ తెలంగాణా ఆంధ్ర సరిహద్దులు దాటి ఆహార ధాన్యాలను రవాణా చేయరాదని కేంద్ర ఆహార సంస్థకు హెచ్చరిక చేశారు.

సమ్మె చేసిన ఆర్. టి. సి. కార్మికులను, వారి ఐక్య కార్యాచరణ సమితి వారిని ఈ సంఘం అభినందించింది. మరల వీరు సమ్మె చేయాలని కోరింది. ఈ సమ్మెల కాలంలో ఖైదునవు ఛార్జీలు వసూలు చేయరాదని ప్రయివేటుబస్సు టాక్సీల యజమానులను కోరారు.

కాల్పులు, లాఠీఛార్జీలు, పెయింటర్ ఛార్జీల వల్ల బాధపడిన వారిని గురించి పోటాలతో సహా పూర్తి సమాచారాన్ని విజయవాడ గాంధిసగరంలోని ఆంధ్రరత్నభవన్లో ఉన్న కేంద్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యాలయానికి తెలియ జేయాలని పోలీసులు మర్మార్గపు నర్యలు చేస్తుండగా తీయబడిన ఫోటోలను కూడా పంపాలని కోరారు.

ఎక్కడైతే కేంద్ర రిజర్వుపోలీసులు నియమింపబడ్డారో అక్కడి హద్దు పద్దూ లేకుండా వారు జరిపిన అక్రమపు చర్యలను దుర్మార్గ చర్యలను గురించి లా అండ్ ఆర్డర్ పరిస్థితికి శ్రీ తన్నేటి విశ్వనాథంగారు ఉత్తరం వ్రాశారు. బుద్ధిపూర్వకంగా కాల్పులు సాగించడం, గోడలు కూడా దూకి ఇళ్లలో ప్రవేశించటం, ఇళ్లలో వారిని చావబాదడం, స్త్రీలను అవమానపరచడం బాధపెట్టడం, దోపిడి చేయడం, గడియారాలు రేడియోలను అమాంతంగా తీసుకొని వెళ్లిపోవటం సి. ఆర్. పి. అత్యాచారాలే భాగాలు. కర్ఫ్యూ సమయంలో అనవసరపరిస్థితులలో ఒక ట్రాఫిక్ పోలీసు కానిస్టేబులు చనిపోవటం వగైరా ఇంక ఏ మాత్రం ఆలస్యం లేకుండా ఈ సంఘటన విషయంగా ప్రత్యేక న్యాయ విచారణ జరిపించాలనికోరారు. శాంతి భద్రతలు నెలకొల్పే సాకుతో సి. ఆర్. పి. వారు ఆంధ్రలో జరిపిన అత్యాచారాలను దమనకాండలను, కాల్పులను గురించి హైకోర్టు జడ్జిచేత న్యాయ విచారణ చేయించాలని కూడా కోరారు.

నాంపూ బ్రాహ్మణ సంఘం ఊరేగింపు

విజయవాడ, జనవరి 31 విజయవాడ కృష్ణపురం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యాన నేటి ఉదయం కనకదుర్గమేశ్వరీ అన్న సత్రం నుంచి సుమారు 500 మంది శ్రీయుతులు ముప్పులపల్లి వారాయణ, పాన్వాడ నరసింహస్వామి, రావి జి. అప్పారావు, దుబాసి దారు మొదలగువారు నాయకత్వము వహించారు.

ఆకాశవాణివద్ద పికెటింగు

ఆంధ్ర వైద్య విద్యార్థి సంఘం సభ్యుల పికెటింగ్‌కు అధ్యక్షులు శ్రీ కె. ఎస్. జెనర్జీ నాయకత్వము వహించారు.

నేషనల్ టీచర్స్ యూనియన్ వారి పికెటింగ్‌కు శ్రీయుతులు ఎస్. వెంకటరెడ్డి, తుట వర్తి సుబ్బారావులు నాయకత్వం వహించారు. వీరు 20 మంది అరెస్టు అయినట్లు సంఘ కార్యకర్తలు చెప్పారు.

జీవిత భీమా ఏజెంట్‌ల మద్దతు

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమానికి విజయవాడ జీవిత భీమా ఏజెంట్‌లు తమ మద్దతును ఇస్తున్నట్లు శ్రీయుతులు ఉప్పులూరి మధుసూదనరావు, కూరపాటి కృష్ణమాచార్యులు ప్రకటించారు. ఇటీవల ఎల్. ఐ. సి. ఏజెంట్‌లు, నిరాహారదీక్ష శిబిరాన్ని నిర్వహించి పలువురు దీక్షలో పాల్గొన్నారు.వూరేగింపులు విడిగా నిర్వహించటమే గాక తాము ప్రతి వూరేగింపులోను పాల్గొంటూ ప్రత్యేకాంధ్రకై దీక్ష వహించి గట్టిగా కోరుతున్నామని, శ్రీ మధుసూదన రావు పేర్కొన్నారు.

విజయవాడ రైల్వే కార్యాలయాలవద్ద, డి. ఎస్. ఆఫీసువద్ద పికెటింగ్ చేస్తున్న ఎస్. జి. వోలు, ఆంధ్రసేన.

కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో సమన్వయ సంఘాలు

— శంకర్‌దయాల్ శర్మ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 31 : కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు సంపూర్ణ సమన్వయాన్ని సాధించడానికి సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు శంకర్‌దయాల్ శర్మ పేడు ప్రకటించారు.

నేడిక్కడ జరిగిన కాంగ్రెసు నాయకుల ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను, పార్టీ లక్ష్యాలను ప్రభుత్వం తెలుసుకోడానికి వీలుగాను ఈ సంఘాలు తరచు సమావేశమవుతుండాలని, పార్టీ నాయకత్వం ప్రభుత్వ స్థాయిలో జరుగుతున్న కృషిని, అభివృద్ధి పథకాల అమలులో ఎదురవుతున్న చిక్కులను ప్రజలకు వివరించగలగాలని అన్నారు.

ఇలాంటి సమన్వయ సంఘాలు 1971 అసెంబ్లీ ఎన్నికల తర్వాత హర్యానా, పంజాబ్, బీహార్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఏర్పాటు చేయబడినవి. వీటిలో ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షుడు తదితరులు సభ్యులుగా వున్నారు.

కాంగ్రెసు అధికారంలో వున్న ఇతర రాష్ట్రాలలో కూడా ఈ సంఘాలను ఏర్పాటు చేయటంలో డాక్టర్ శర్మ కోరారు.

విద్యాసంవత్సరం సంగతి శ్రీ సరీన్ ప్రకటనపై విమర్శ

విజయవాడ, జనవరి 31 : విద్యాసంవత్సరం రద్దు కాకుండా చేయాలని గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్ చేసిన విజ్ఞప్తి చిత్తశుద్ధితో కూడినదికాదని, ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని వెన్నుపోటు పొడిచేదిగా వుందనిఆంధ్ర టీచర్సు యూనిక్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు, కృష్ణాజిల్లా టీచర్సు గిల్డ్ అధ్యక్షుడు—కార్యదర్శులు శ్రీ కె. మంగళగిరిశాస్త్రి, కామూరు చంద్రశేఖరరావు, వై. వెంకటరత్నం గార్లు వేరొక సంయుక్త ప్రకటన ద్వారా విమర్శించారు.

రాష్ట్రంలోని ముఖ్య విద్యాలయాలలో సి.ఆర్.పి., మిలిట్రీ శిబిరాలు వుంచి, పిల్లలను పిట్టలవలె కాలుస్తున్న ప్రభుత్వం, విద్యా సంవత్సరం రద్దుకారాదంటూ మొసలి కన్నీరు కార్చడం ఏమి సబబు అని ప్రశ్నించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేట్లు గవర్నరు సలహాదారు ఎంత త్వరగా కృషిచేస్తే అంత త్వరగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అంత త్వరగా విద్యాలయాలకు వెళ్లగలరన్నారు. విద్యా సంవత్సరం రద్దు జరగడం, జరగక పోవడం ప్రభుత్వ చర్యమీద మాత్రమే ఆధారపడి వుందిని, సి.ఆర్.పి.ని ఉపసంహరించి, కేసులు ఉపసంహరించి, ప్రత్యేక రాష్ట్రం ప్రకటించినప్పుడు, లేదని సెలవులు కూడా రద్దుచేసుకొని విద్యాబోధనచేసి విద్యార్థులకు విద్యా సంవత్సరం రద్దు కాకుండా తాము చేయగలమని వివిధ ఉపాధ్యాయ సంఘాల తరపున వీరు ప్రకటించారు.

హైదరాబాద్—వాగపూర్ ఫీలక్సు బస్సు సర్వీసు

హైదరాబాద్, జనవరి 31 : ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారు ఫిబ్రవరి మొదటితేదీనుండి హైదరాబాద్ నాగపూరుల మధ్య ఎక్స్‌ప్రెసు సర్వీసు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఫీలక్సు సర్వీసు స్థానే ఇది నిర్వహిస్తారు.

ఇక్కడి సిటీబస్సు స్టేషనుపో రాత్రి 8 గంటలకు బస్సుబయలుదేరి మరురోజు ఉదయం 8—50 లకు నాగపూరు చేరుతుంది. నాగపూరులో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి మరురోజు ఉదయం 6—50 లకు హైదరాబాద్ చేరుతుంది. ఒక ప్రయాణానికి టిక్కెట్టు రు. 28—80 బాలలకు రు. 14—40.

వెంటనే రాష్ట్రాన్ని విభజించాలి :

బందరు మహిళా సేవా మండలి తీర్మానం

బందరు, జనవరి 31 వెన్వెంటనే ప్రత్యేక ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బందరు మహిళా సేవా మండలి వారు తీర్మానించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆంధ్ర ప్రాంతంలోని విద్యార్థులు, యువకులు, డాక్టర్లు, వర్తకులు, కార్మికులు సారి శ్రామికవేత్తలు, వ్యవసాయదారులు, మహిళలు, బాలబాలికలు యావదాంధ్ర ప్రజానీకం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పెక్కు త్యాగాలను చేస్తున్నారని పేర్కొంటూ వారిని అభినందిస్తూ తీర్మానించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమ సందర్భంగా జరిగిన హింసాకాండను దహనకాండను గర్హిస్తూ వీటిని వేర్పాటు ఉద్యమ వ్యతిరేకుల ఏజెంట్లు ప్రోత్సహించి ఉండవచ్చునన్నారు. శాంతియుతంగా, అహింసా మార్గములో ఉద్యమము ఉధృతం కావాలన్నారు.

అనంతపురం, ఒంగోలు, తెనాలి, నెల్లూరు విజయవాడ, గుంటూరు, ఏలూరు, కాకినాడ, పెద్దాపురం, విశాఖపట్నం, రాజమండ్రి, శ్రీకాకుళం తదితర ప్రాంతాలలో జరిగిన పోలీసు కాల్పులను లాఠీచార్జీలను గర్హించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలన్నారు.

పి. ఆర్. పి. సైన్యాలను చూచి ప్రజలు రెచ్చిపోతున్నారని వీటిని వెంటనే ఉపసంహరించాలని కోరారు.

పోలీసుకాల్పులలో మరణించినవారిపట్ల విచారం వ్యక్తపరిచారు. మృతుల కుటుంబాలకు గాయపడిన వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తపరిచారు.

విజయవాడ, తదితర పట్టణాలలో పి.ఆర్. పి. వారి హతుక చర్యలను ఖండించారు.

పైలర్ల ఊరేగింపు

విజయవాడ, జనవరి 31 : ఈ రోజు ఉదయం 9 గంటలకు కొత్తపేట గ్రీనిసా మసీదువద్దనుండి విజయవాడ పైలర్ల సంఘానికి చెందిన దాదాపు 1500 మంది పైలర్లు ప్రత్యేక ఆంధ్ర కోరుతూ ప్రెసిడెంట్ ఎస్. మహబూబ్ ఆధ్వర్యమున వూరేగింపు జరిపారు. పెక్ సందుసాహెబ్ ప్రతేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమము గురించి వివరించి, రిబ్బనును కత్తిరించి వీధూరేగింపు ప్రారంభోత్సవం చేశారు. ఈ పట్టణ పైలర్లు అన్ని దుకాణములను మూసివేసి పైలర్లు ప్రత్యేక ఆంధ్ర నినాదంతో ప్రత్యేక రాష్ట్రం కావాలి అని కోరుతూ పట్టణ వీధులగుండా వూరేగారు.

కృష్ణాజిల్లాలో పాటశాలలు

విజయవాడ, జనవరి 31 : కృష్ణాజిల్లాలోని పాటశాలలను ప్రభుత్వ విద్యా సంస్థలను, ఎయిడెడ్ విద్యాలయాలను కూడా ఫిబ్రవరి 11వ తేదీవరకు మూసివేస్తున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ వేలుగోపాల్ నేడు ప్రకటించారు.

క్రమశిక్షణతో ఉద్యమ నిర్వహణ

కాకాని బ్రిగేడ్ ఏర్పాటు :

పిన్నమనేని కోటేశ్వరరావు ప్రకటన

విజయవాడ, జనవరి 31: ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధన అంతిమ లక్ష్యంగా ఆహింసా అమోఘమైన కృషిచేసి, ఆ కృషిలో అమరులైన శ్రీ కాకాని వెంకటరత్నం పేరిట, ఆయన లక్ష్య సిద్ధికై కాకాని బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్టు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు నేడు ఇక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకు నిర్మితమైన కార్యక్రమంతో, నిరంతరం ఉద్యమ నిర్వహణకు సుశిక్షితమైన సేనా దళం అవసరమన్న ఉద్దేశంతో ఈ బ్రిగేడ్ స్థాపింపబడిందని, ఆంధ్రలో 12 జిల్లాలలోనుకూడా ఈ బ్రిగేడ్ శాఖల విస్తరణ జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆంధ్ర కాంగ్రెస్ కేంద్ర కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో కాకాని బ్రిగేడ్ ఉద్యమం నిర్వహిస్తుందని పేర్కొంటూ, యువకులు, విద్యార్థులు అన్ని చోట్ల శ్రీ కాకాని పేరిట బ్రిగేడ్‌లు స్థాపించి సుశిక్షణాయుత పద్ధతిలో కార్యక్రమ నిర్వహణకు దళాలుగా ఏర్పడ వలసిందని ఆయన కోరారు.

శ్రీ ఆలపాటి రాజా అధ్యక్షుడుగా, శ్రీయుతులు అప్పుమిల్లి జయప్రకాశ్, అక్కినేని సుభాష్‌చంద్రబోస్, గోవాడ మల్లి భార్జునరావు, మహ్మద్ సమద్‌లు నిర్వాహకులుగా ఈ కాకాని బ్రిగేడ్‌కేంద్ర కార్యాలయం విజయవాడలోవుంటుందని ఆయన చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి వివిధ ప్రాంతాల్లో కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, ఆ కుటుంబాలకు ఇవ్వవలసిందిగా వెయ్యి రూపాయలు పంపారని, వివిధ జిల్లాలకు ఈ విధంగా ఆయన 10వేల రూపాయిలు పంపారని శ్రీ కోటేశ్వరరావు చెప్పారు.

కలసికట్టుగా ఉద్యమం: మూర్తిరాజు విజ్ఞప్తి

ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం ప్రస్తుతం సాగుతున్న ఉద్యమంలో అంతా కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

కొన్ని రాజకీయ పక్షాలు ఉద్యమాన్ని స్వప్రయోజనాలకు వినియోగించుకొనడానికి యత్నిస్తున్నవని, కాంగ్రెస్ పార్టీవారిని విమర్శిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, కాంగ్రెస్‌పార్టీవారి వల్లనే ఉద్యమం తీవ్ర స్థాయిలో సాగుతున్నదని ఆయన అన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేర్కొన్న సవరణలకు లోబడి చర్చలకు లాము సిద్ధమేనని ఆయన అన్నారు. ఫిబ్రవరి 5 తర్వాత జరగవలసిన కార్యక్రమాన్ని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించగలరని ఆయన తెలిపారు. సమ్మె చేస్తున్న ఎస్. బి. వోలకు విస్తృతంగా సహాయం చేయడం జరుగుతోందన్నారు.

శాసనసభ్యత్వాలకు రాజీనామాచేసే అలోచన కలదా? అని ప్రశ్నించగా, దానివల్ల సమస్య పరిష్కారం కాదన్నది తమ అభిప్రాయం

(మిగతా 5వ పేజీలో)

సింగరాయకొండ సౌత్ కాబిన్ దగ్ధం :

స్విచ్‌మన్ సజీవదహనానికి విఫలయత్నం

హవురా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు కొద్దిలో తప్పిన ప్రమాదం

విజయవాడ, జనవరి 31 : ఈ ఉదయం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులు కొందరు సింగరాయకొండ రైల్వే స్టేషన్ సౌత్ కాబిన్‌కు నిప్పంటించి తగులబెట్టారు. ఆకాబిన్‌లో స్విచ్‌మెన్ బయటకు రాకుండా బయట తాళంపెట్టి కాబిన్‌తో సహా అతనిని సజీవదహనానికి ప్రయత్నం చేశారని, అయితే కాబిన్‌మన్ కిటికీలో నుంచి క్రిందకు దూకి ప్రాణాలు రక్షించుకోగలిగాడని విజయవాడ డివిజనల్ రైల్వే కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలిసింది. క్రిందకు దూకిన స్విచ్‌మెన్‌కు గాయాలు తగిలాయి. అయితే ప్రాణాపాయం ఏమీ లేదని తెలిసింది.

ఇది ఇలా ఉండగా నిన్న హవురా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను రైలుమార్గంపై అవరోధాలు పెట్టి అటకాయించిన చోట మళ్లీ ఇవాళ కొంత గొడవజరిగినట్లు రైలుమార్గంపై అవరోధాలు పెట్టడానికి ప్రయత్నించినట్లు తెలియవచ్చింది. నిన్న పెదఅవుటపల్లి, తేలప్రోలు మధ్య ఈ సంఘటన జరిగింది. అంతకు ముందు గస్తీ ట్రెయిన్ వెళ్లింది. అది వెళ్లిన 15నిముషాలలోనే హవురా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఆ చోటికి వచ్చింది. ఈ 15 నిముషాల వ్యవధిలోనే ఆందోళనకారులు పెద్ద బండలను రైలు మార్గంపైకి దొర్లించగలిగారని, ఒక టెలిగ్రాఫ్ స్తంభాన్ని పెద్ద పెద్ద నెట్ల కొమ్మలను మార్గానికి అడ్డంగా పెట్టారని తెలియ వచ్చింది.

టెలిగ్రాఫ్ స్తంభం మీద ఆకులుకొమ్మలు కప్పివేశారు. ఎక్స్‌ప్రెస్ డ్రైవరు ఈ అవరోధాలు గమనించక బండి పోనిచ్చారని, ఇంజన్ ముందుభాగాన ఉన్న కాకాబార్ తగిలి టెలిగ్రాఫ్ స్తంభం కొమ్మలు పడ్డాయి అయి పోయాయని, ఇంజన్ రెండు బోగీలు ఈ అవరోధం దాటి అవతలకు వెళ్లిన తరువాత బండి ఆగిందనితెలియ వచ్చింది. నిజానికి ఎక్స్‌ప్రెస్‌కు పెద్ద ప్రమాదం జరిగి ఉండేదే కాని కొద్దిలో తప్పింది.

ఇంజను, రెండు బోగీలను బండి నుండి విడదీసి మార్గం మీద అవరోధాన్ని తొలగించారు. ఇదంతా అయ్యేసరికి ఐదుగంటలు ఆలస్యమైంది. తరువాత బండి ముందుకు కదలి పోయింది.

అప్పిట్లనుద్ద 300 మహిళలు రైలు మార్గానికి అడ్డంగా వచ్చి రైలు కదలకుండా చేస్తున్నారు. ఆందోళనకారులు ట్రాక్ శ్రీ లను తొలగించారు. వీరాల—స్టూవర్టుపురం మధ్య కూడా 200 స్లీపర్లను, ట్రాక్ శ్రీలను తొలగించారు. కాని ఏలాగో బండి నడుపగలిగారు.

గుడివాడలో పికెటింగ్ మూలంగా గూడ్సు షెడ్‌ను మూసివేయడం జరిగింది.

ఇక్కడ విజయవాడ డివిజనల్ కార్యాలయం వద్ద పికెటింగ్ ఉధృతంగా ఉన్నది. 1500 మంది ఉద్యోగులకు 10, లేక 15 మంది మాత్రమే హాజరవుతున్నారు. పికెటింగ్ కార్యాలయాలవద్దనే గాకుండా ఉద్యోగుల ఇళ్లకు కూడా వ్యాపించినట్లు తెలిసింది. ఆందోళనకారులుఉద్యోగులఇళ్లకువెళ్లి కార్యాలయాలకు వెళ్లనట్లయితే ఏమో చేస్తామని బెదరించడం చాలామంది ఉద్యోగులు భయపడి ఇళ్లలోనే ఉండిపోతున్నట్లు తెలిసింది.

ఒకటి అర రైళ్లు నడిపే సిబ్బంది కూడా ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయంతోనే తమ విధిని నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

రైళ్లు రద్దు

ఇవాళ హైదరాబాద్—హావురాల మధ్య అటూ ఇటూ నడిచే 45, 46 నంబర్లు ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేశారు. విజయవాడ—తిరుమల ఎక్స్‌ప్రెస్‌లను కూడా రద్దుచేశారు. మరి కొన్ని రైళ్లను కూడా రద్దు చేసే అవకాశం ఉంది.

కాకినాడలో బంద్

కాకినాడ, జనవరి 31 : కాకినాడలో ఈ నెల 26న పూర్తి బంద్ జరిగింది. టవున్‌హాలు స్టైన, పెద్ద మార్కెట్ స్టైన, జిల్లాపరిషత్ కార్యాలయం స్టైన శ్రీ టి. రామచంద్రరావు (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు) జి. కమలాదేవి (ఎం. ఎల్. ఎ.) శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు "జై ఆంధ్ర" పతాకాలు ఎగురవేశారు. కొన్ని కూడలలో గుమికూడిన ప్రజలపై పోలీసులు లాఠీచార్జి చేశారు. కొందరిని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో 47 మందిని విడుదల చేశారు. 10 మందిని రాజమండ్రి సెంట్రల్ జైలుకుపంపారు. 23 వ తేదీన పోలీసులు జరిపిన కాల్పులలో కారు డ్రయివరు కె. అప్పారావు మరణించాడు.

మోటారువాహనాలపై పన్ను గడువు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31 : రాష్ట్ర రవాణా కమిషనర్ ఒక ప్రకటనలో యిలా పేర్కొన్నారు : 1963 మోటారు వాహనాల రవాణా చట్టం సెక్షన్ 4(1ఎ) క్రింద మోటారు వాహనాల పన్నులు క్వార్టరు (మూడునెలలు) ప్రారంభమైన 15 రోజులలోగా చెల్లించాలి.

యిపుడు మార్చి 31 తో ముగిసే క్వార్టరుకు చెల్లించవలసిన మోటారు వాహనాల పన్నులకు గడువును ఫిబ్రవరి 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. మోటారు వాహనాల యజమానులు ఈ లోపుగా పన్నులు చెల్లించాలి.

ప్రధాని ప్రజల అభీష్టాన్ని మన్నించాలి టి. వి. రమణసూరి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31: రాష్ట్రంలో ఉభయ ప్రాంతాలకు చెందిన అత్యధిక సంఖ్యాక శాసన సభ్యులు రాష్ట్ర విభజనను కోరుతున్న దృష్ట్యా ప్రధానమంత్రి ప్రజాభీష్టాన్ని మన్నించి ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలని కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ టి. వి. రమణసూరి నేడొక పత్రికాప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రజలకోరికను గౌరవించి వారు ఎన్నుకున్న శాసనసభ్యులు సమైక్యతావాదాన్ని అంటి ఆయన హెచ్చరించారు.

ఆదిలాబాద్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

ఆదిలాబాద్, జనవరి 31 : ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. ఎస్. గౌడు రిపబ్లిక్ దినోత్సవంనాడు పండ్లు పంచిపెట్టారు.

ఆసుపత్రిలో ఉండే టి. బి. రోగుల (ఎప్పుడు ఉండే వారికి) వస్త్రాలు పంచిపెట్టారు.

పెట్టుకుని వున్నవారు వెంటనే వేర్పాటు ఉద్యమాన్ని బలపరచాలని, లేనిపో ప్రజలు ముఖ్యంగా యువకులు వారిని క్షమించరని ఆయన హెచ్చరించారు.

జంటనగరాలలో

ప్రభుత్వం కేటాయించిన సరుకులనే రేషన్ దుకాణాలలో అమ్మాలి

వినిమయదార్లు ఇబ్బందుల నివారణకు కొత్త ఏర్పాట్లు : జిల్లా కలెక్టరు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31 : రాజధాని నగరంలోని రేషన్ దుకాణాలకు ప్రభుత్వం కేటాయించే కంట్రోలు వస్తువులనే తెచ్చి అమ్మాలిగాని, అదే వస్తువులను బ్లాక్‌మార్కెటుగా కొనుగోలుచేసి అమ్మేసరుకులకి ఇకముందు సస్పెన్షన్ చెప్పాలని రేషన్ దుకాణాల యజమానులను ఆదేశించినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ బి. వి. రామారావు నిన్న ఇక్కడ వెల్లడించారు.

ప్రభుత్వం కేటాయించిన సరుకుని వినిమయదారులకు గుర్తింపు కార్డులపై పంపిణీ చేయకుండా అధిక ధరకు వారు విడిగా అమ్ముకుంటున్నారని వస్తున్న ఫిర్యాదుల దృష్ట్యా ఇకముందు అటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా ఈ నిర్ణయంతోద్భుదుతుందని అభిప్రాయపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు.

ఎప్పుడు విచారించినా సరుకులేదనే జవాబు చెబుతున్నారని ఫిర్యాదు వస్తున్నందున ప్రతి నెల 25వ తేదీ నాటికి జరిగే కేటాయింపులను పదవ తేదీలోగా గోదాముల నుంచి తప్పనిసరిగా తీసుకుని పోవాలని రేషన్ దుకాణాలను ఆదేశించినట్లు కూడా ఆయన తెలిపారు.

జంటనగరాలలో ఉన్న 22 లక్షల మంది ప్రజలకు నాలుగు లక్షల గుర్తింపు కార్డులు అప్పుడే జారీ చేసినట్లు ఆయనచెప్పారు.మరొక 15 వందల దరఖాస్తుల విషయంలో ఇంకా చర్య తీసుకోవలసి ఉన్నదని, వారం పదిరోజులలో ఆయా దరఖాస్తుదార్లకు కూడాకార్డులు లభిస్తాయని అన్నారు. ఇప్పటివరకు కార్డుల పంపిణీ విషయంలో తగిన సిబ్బంది లేక జాప్యం జరిగిందని వివరించారు. కొన్ని దొంగకార్డులు వాడకంలో ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులను అనుసరించి దర్యాప్తు జరపగా దాదాపు నలభైవేల దొంగకార్డులు బయట పడ్డాయని ఈ విషయంలో 15మంది రేషన్ దుకాణదార్లు లైసెన్సులు రద్దు చేశామని, మరొక పది దుకాణాల విషయం పరిశీలనలో ఉన్నదని శ్రీ రామారావు చెప్పారు.

పోయినడిసెంబరుమాసంలో మురిగిపోయిన గత ఏడాది కార్డులకు బదులుగా క్రొత్తకార్డులు ఇవ్వడం గాకుండా వాటినే ఈ సంవత్సరానికి కూడా వాడుకునే ఏర్పాటు చేస్తున్నట్లుచెప్పారు. ఈ ఏర్పాటు ప్రకారం కార్డుకు వెనుక వైపు కొత్త సంవత్సరానికి సరుకులు తీసుకునే అర్హత కల్పిస్తూ అధికార ముద్రగల మరొక పత్రం అంటిస్తారు. ఈ కార్యక్రమం అప్పుడే కొనసాగుతున్నదనీ, ఈ నెలాఖరుకు అది పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

రాజధాని నగరంలో నెలకు 200 రూపాయల లోపు ఆదాయం గల పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం నెలంతటికీ మనిషికి అరకిలో చొప్పున ముతక బియ్యం పంపకం చేయగలుగుతున్నదని జిల్లాకలెక్టరు శ్రీ రామారావు చెప్పేసరికి పత్రికా విలేఖరులు విస్మయం చెందారు. నెలకు మనిషికి అరకిలో చొప్పున ప్రజలు బ్రతక గలుగుతున్నారంటే ఆశ్చర్యమేనని ఒక విలేఖరి అనగా, తిండిగింజల తీవ్రమైన కొరత ఏర్పడిన ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఇంతకుమించి కేటాయించలేక పోతున్నదని శ్రీ రామారావు అన్నారు. అయితే తాము ఎక్కువ కేటాయింపు కోసం కృషి చేస్తున్నామని కూడా ఆయన తెలియ జేశారు.

ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో రాజధానికి వరుసగా 31 వేల 25 వేల క్వింటాల్స్

ప్రత్యేక రాష్ట్ర వాదులతో ఫిబ్రవరి 5 లోగానే కేంద్ర నాయకులు చర్చలు జరిపే అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 : ప్రత్యేక రాష్ట్ర వాదులతో ఫిబ్రవరి 5 లోపలనే కేంద్రనాయకులు సంభాషణలు ప్రారంభించే అవకాశాలు ఇప్పుడు మెరుగయ్యాయని, ఇక్కడి రాజకీయ వర్గాలవారు ఆశాభావంతో ఉన్నారు.

శ్రీ శంకరగిరి మొన్న శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో విశాఖపట్నంలో దాదాపు గంటసేపు మాట్లాడారు. శ్రీ బి. వి. ప్రభృతులు వంపిన రాజీనామాలను ఆమోదించే ముందు వారితో మాట్లాడవలసి ఉంటుందని శ్రీ శంకర్‌దయాల్‌శర్మ చెప్పిన తర్వాత, ఈ నాయకులు కాంగ్రెసు అధ్యక్షుల అభ్యర్థనంపై ఢిల్లీకి రావలసి ఉంటుందని శ్రీ శంకరగిరి వారికి సూచించినట్లు తెలుస్తోంది.

ప్రత్యేకరాష్ట్రాన్ని గురించి కూడా వారితో మాట్లాడవచ్చు గనుక ప్రత్యేక రాష్ట్ర వాదులు రాయబారానికి సుముఖం గానే ఉండవచ్చునని రాయబారం జరుగుతున్నవారి నన్నిపాతవర్గాల ద్వారా తెలుస్తోంది.

రెండు రోజులుగా రాష్ట్రంలో దవుర్జన్య సంఘటనలు, కూడా తగ్గినవనీ, మళ్లీ శాంతియుతమైన, ఆయత్తయుతమైన పోరాటంలోనికి ప్రజలు మళ్లీ మళ్లుతున్నారనీ, అందువల్ల ప్రశాంత పరిస్థితులు ఏర్పడడానికి వాతావరణం ఏర్పడుతోందనీ ప్రభుత్వవర్గాలవారు చెబుతున్నారు. దానికి సూచనగా డిశంబరునుంచి నమ్మెలో ఉన్న డాక్టర్లు, కలరా వ్యాధి నిరోధానికి తోడ్పడినట్లు పేర్కొంటూన్నారు.

విజయవాడకు శంకరగిరి రాక

శ్రీ శంకర్‌గిరి నేటి ఉదయం ఇక్కడి నుంచి విజయవాడ బయలుదేరుతున్నారు. అటుపిమ్మట ఆయన గుంటూరు, ఒంగోలు వెళ్లి 2వ తేదీన ఢిల్లీ వెడతారు.

విజయవాడలో 30వ తేదీ సంఘటన: శ్రీ సరీన్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 31 : రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనకు సంబంధించి మొన్న ఉదయం నుంచి పెద్ద సంఘటనలు జరిగినట్లేమీ తెలియరాలేదని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సీ. సరీన్ నిన్న సాయంత్రం పత్రికా విలేఖరులతో చెప్పారు.

నిన్న ఉదయం విజయవాడలో జరిగిన సంఘటన వివరాలు తెల్పుతూ, కేంద్ర రిజర్వు పోలీసు వ్యాను కింద పడిన బాలుడు మరణించినట్లు వదంతులు వ్యాపించడం వల్ల ఆ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఉద్రిక్తత ఉత్పన్నమైందని శ్రీ సరీన్ తెలిపారు. ఏబువురు ప్రజలు ఆ ప్రాంతంలో చేరి ఒక కారుకు నిప్పుపెట్టారు. కారు తాలూకు పెట్రోలు టాంకు పేలిపోవటంతో అయిదుగురు వ్యక్తులకు ఒడలు కాలింది.

విజం తెలిసిన తరువాత ప్రజలు వెళ్లిపోయారని శ్రీ సరీన్ చెప్పారు.

జనవరి 19, 20 తేదీలలో పోలీసు కాల్పుల వల్ల సంభవించిన మరణాలను గురించి పత్రికలలో ఆతిశయోక్తులు ప్రచురించబడటంతో గుంటూరు పట్టణంలో ఎంతో ఉద్రిక్తత ఏర్పడిందని ఆయన అన్నారు. అప్పుడు ప్రభుత్వము పోలీసు కాల్పుల వల్ల నలుగురు మరణించారని ప్రకటించిందని, గుంటూరు న్యాయవాదుల సంఘం స్వతంత్రంగా దర్యాప్తు గరిపి ఈ అంకె సరయినదని కనుగొన్నదని ఆయన వివరించారు.

నిజంకాని సమాచారం పత్రికలను ఇవ్వబడకుండా చూడవలసిందని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

పార్టీనుంచి 15మంది ఎం.పి.ల రాజీనామా పత్రాలు కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 31: పార్టీనుంచి తప్ప మరి దేనికీ ఎవ్వరూ అంగీకరించరని 15 మంది ఆంధ్ర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల రాజీనామాలను కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మకు నిన్న సాయంకాలం లోక్‌సభ సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ అందజేశారు.

అంతకు ముందు నిన్న సాయంకాలం శ్రీ సూర్యనారాయణ కొంతమంది పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం పూర్తి కాగానే శ్రీ సూర్యనారాయణ, మరి ముగ్గురు ఎం. పి. లు శ్రీ పి. నరసింహారెడ్డి, శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి, శ్రీ బి. సత్యనారాయణ కాంగ్రెస్ అధ్యక్షుని కలిసి కొని రాజీనామా లేఖలను అందజేశారు. ఎం. పి.ల సమావేశంలో ఈ నలుగురు కాక, పార్టీకి రాజీనామా చేయని మరో ముగ్గురు పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. వీరు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ కె. రామకృష్ణారెడ్డి శ్రీ ఎస్. నారాయణప్ప.

కాంగ్రెస్ అధ్యక్షునికి రాజీనామా పత్రాలను అందజేస్తూ, తమ కోర్కెను ఈ నెల 26 వ తేదీ నాటికి పార్టీ అంగీకరించనందున తాము తప్పనిసరిగా రాజీనామా చేయవలసి వచ్చిందని శ్రీ సూర్యనారాయణ చెప్పినట్లు తెలిసింది.

శ్రీ సూర్యనారాయణ పత్రికల వారితో మాట్లాడుతూ వేర్పాటు వినా మరి దేనితోనూ ఆంధ్ర ప్రజలు సంతృప్తి చెందరని కాంగ్రెస్ అధ్యక్షునికి తాము చెప్పినట్లు తెలిపారు. ముల్కీ నిబంధనలను రద్దు చేసినప్పటికీ, వేర్పాటు తప్ప మరి దేనికీ ఎవ్వరూ అంగీకరించరని చెప్పారు.

రాజీనామా చేసిన ఒక పార్లమెంటుసభ్యుడు పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు తాము రాజీనామా ఇవ్వడం అంటే పార్టీ విధానాలను, కార్యక్రమాలను తాముపూర్తిగా సమర్థిస్తామని కాదని తమకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పాయకత్వం పట్ల విశ్వాసం ఉన్నదనీ చెప్పారు.

తమ భావాలను ప్రధానికి తెలియ జేయవలసిదిగా శ్రీ బి. ఎస్. మూర్తిని తాము కోరినట్లు కూడా శ్రీ సూర్యనారాయణ మరో ముగ్గురు సభ్యులు చెప్పారు. వీరు నలుగురు శ్రీమతి గాంధిని నేడు కలుసుకొన వలసివుంది.

ఆంధ్ర, తెలంగాణా నాయకుల రవుండ్ టేబుల్ సమావేశాన్ని ప్రధాని ఏర్పాటుచేస్తే బాగుంటుందని వీరు అనుకుంటున్నారు. ఈ సమావేశం జరిపితే అంశాలలో ప్రత్యేకాంధ్ర ఏర్పాటు విషయం కూడా ఉండాలని వీరు చెప్పారు.

రాష్ట్రాలలో శాంతిని, మామూలు పరిస్థితిని తీసుకు రావడానికి కృషి చేయవలసిందిగా పార్లమెంటు సభ్యులను కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శర్మ కోరినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు ఎలాంటి నిర్ణయంతోనూ శీఘ్రం కూడా ఆయన చెప్పారు.

ప్రజల అభీష్టాన్ని అనుసరించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు అధిష్ఠాన వర్గంతట్టు తుదకు అంగీకరించగలదనే తమ విశ్వాసమని శ్రీ సూర్యనారాయణ చెప్పారు.

విజయవాడలో పురోహిత, అర్చకుల ఊరేగింపు

విజయవాడ, జనవరి 31: ఆంధ్రరాష్ట్ర ప్రజాపురోహితసంఘం, విజయవాడ బ్రాహ్మణ యాజ్ఞిక సంఘం, దుర్గామల్లేశ్వర దేవస్థానం అర్చక బృందం, విజయవాడ కృష్ణానదీ తీర్థ బ్రాహ్మణ పురోహిత సంఘముల ఆధ్వర్యమున 500 ల మంది పురోహితులు పండితులుతో బ్రాహ్మణ వీధిలోని శివాలయం నుంచి పూరేగింపు జరిగింది. పూరేగింపునకు ముందు శివాలయం పద్ద శ్రీ మల్లెల శ్రీరామమూర్తి జై ఆంధ్ర పతాకమును ఆవిష్కరించారు. పూరేగింపులో శ్రీయుతులు నిమ్మగడ్డ సీతారామయ్య, నిమ్మగడ్డ వెంకటసుబ్బారావు, కోటమల్లయ్యశాస్త్రి, కోటవెంకటేశ్వరరావు, కప్పగంతు వెంకటేశ్వరశాస్త్రి, చిలకమర్తి సత్యనారాయణ, తూములూరు రామమూర్తి, అయినమిల్లి కృష్ణ బ్రహ్మం, రఘునాథఘనాపాటి, ప్రభృతులు విజయవాడ సిటి కాంగ్రెసు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి శ్రీ బాలాజీస్వామి పాల్గొన్నారు.

పూరేగింపు కొత్తపేట, పాతబస్తీ, గాంధి నగరం, సత్యనారాయణపురం, గవర్నరుపేట లలో తిరిగి పాతబస్తీలోని శివాలయం చేరింది. పూరేగింపు మవునముగా జరిగినది. మధ్య మధ్య "ధర్మస్యజయోస్తు అధర్మస్యనాశోస్తు ప్రాణిషు సద్భావనాస్తు, విశ్వస్య కళ్యాణమస్తు" సత్వరం ఆంధ్ర రాష్ట్రం సిద్ధించాలి అనే వాక్యములు పలుకబడినవి. పాత శివాలయములో మల్లెల శ్రీరామమూర్తి గారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ బాలాజీస్వామి, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, కోట మల్లయ్యశాస్త్రి, లొల్లా దక్షిణామూర్తిశాస్త్రి, యనమండ్ర కృష్ణమూర్తి, కొణకంచిసూర్యనారాయణశాస్త్రి, నిమ్మగడ్డ శీతారామయ్య, కప్పగంతులవెంకటేశ్వరశాస్త్రి, చిలకమర్తి సత్యనారాయణశాస్త్రి సత్వరమే ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోరుతూ ప్రసంగించారు. సభలో సత్వరమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రము ఏర్పడవలెనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కోరుచూ తీర్మానించారు. ఫిబ్రవరి 3 వ తేదీ శివాలయంలో ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి అర్చనలు జరుపులకు తీర్మానించారు. శ్రీ కోటమల్లయ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు.

గాంధిజీకి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మృత వీరులకు జోహారులర్పించి, 2 నిముషముల మవునమును పాటించిరి.

గాంధిజీ 25వ వర్ధంతి

మృత వీరులకు భారత్ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 31 నరిగ్గా నిన్నటికి 25 సంవత్సరాల క్రిందట హంతకుని బుల్లెట్ దెబ్బకు నేలకొరిగిన జాతిపితకు, స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత త్యాగం చేసిన జ్ఞాత, అజ్ఞాత అమరవీరులకు భారతజాతి నిన్న శ్రద్ధాంజలి ఘటించింది.

ఉదయం పదకొండు గంటలకు దేశం లోని వివిధ ప్రాంతాలలో ప్రజలు రెండు నిముషాలు మవునం పాటించారు.

ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాజఘాట్‌లో మహాత్ముని సమాధిపై పువ్వు గుచ్చం ఉంచారు. ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పథక్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, పలువురు కాబినెట్ మంత్రులు త్రివిధ బలాధిపతులు, అశేష ప్రజలు అవనత శిరస్కులై నిలిచారు.

మధ్యాహ్నం మహాత్ముని జీవిత వ్యాసంగాలకు అంకితమైన "కాలనాళికను" ఉపరాష్ట్రపతి శ్రీ పథక్ గాంధీజీ హత్య చేయబడిన చోటు అయిన గాంధి స్మృతి వద్ద నిక్షేపించారు.

ఇందుకోసం ప్రత్యేకంగా తవ్విన బావిలోకి 2 వందల కిలోల బరువుగల ఈ నాళికను దింపేటప్పుడు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మొదలైనవారు అక్కడ ఉన్నారు.

విజయవాడలో వేర్పాటు, సమైక్యవాదుల మధ్య సంఘర్షణ

విజయవాడ, జనవరి 31 : విజయవాడ దుర్గా అగ్రహారంలో కొత్త ఎంతెన నమూనంలో ఏలూరు రోడ్డుపై వేర్పాటువాదులకు సమైక్యవాదులకు మధ్య నిన్న రాత్రి ఘర్షణ జరుగగా, ఉద్రేకాలు పెరగడంతో మూడు సిటీ బస్సుల అద్దాలను పగులగొట్టడం, ఒక హోటల్ ఫర్నిచర్‌ను రోడ్డుపై వేసి తగులబెట్టడం జరిగినట్లు తెలుస్తోంది.

— — ౦ — —

బందరులో బంద్: ఊరేగింపు

బందరు, జనవరి 31 : ఇంతవరకు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పాల్గొన్న వర్తక సంఘాలు 20 నిన్న తామే స్వయంగా "బంద్" జరిపి, తమ సిబ్బందితో సుమారు 3 వేల మంది పూరేగింపు జరిపారు.

"రాష్ట్రపతిపాలన మా కొద్దు" "ప్రత్యేక రాష్ట్రం కావాలి, జై ఆంధ్ర" అనే నినాదాలు చేశారు.

నిన్న 'బంద్'లో పండ్లు, పూలు, కాయగూరలు, హోటళ్లను మినహాయించారు.

పి ఆర్. పి. పై దాడి తగదు

పొట్టి శ్రీరాములు ప్రజాసమితి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 31 : ప్రస్తుత ఉద్యమ కార్యక్రమంలో కేంద్ర ప్రజాపక్ష కార్యాలయాలను, ముఖ్యంగా సెంట్రల్ ఎక్సైజు పోస్టాఫీసులు, రైల్వే ఆఫీసులు ఏ మేరకు మార్పుల్లో ఉన్నా ప్రజలు కార్యకర్తలు శాంతియుతంగా పికిటింగ్ చేయించి మహాంధ్ర పాలి. పి. ఆర్. పి. పిలవ దాడులు అనవసరం. దానివలన సమస్యపెరిగి ఎక్కువగా ప్రజలే గాని పి. ఆర్. పి. కాదని ఇటీవల సంఘటనలు రుజువు చేశాయి. కనుక పి. ఆర్. పి.ని కవ్వించవద్దు అని పొట్టి శ్రీరాములు ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. భగవాన్‌దాస్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఉద్యమంలో పరోయోజనులు కాల్చి రంగంలోకి దిగాలని ముఖ్యంగా స్త్రీలు ఎక్కువ మంది పాల్గొనాలని, ఇలా చేస్తే 15 రోజులలో ప్రత్యేకాంధ్ర వచ్చితీరుతుందని ఆయన తమ ప్రకటనలకి పేర్కొన్నారు.

—౦—

బి. రాజగోపాలరావు ఢిల్లీ ప్రయాణం

విశాఖపట్నం, జనవరి 31 : విజయవాడలో ఇటీవల ముగ్గురు సభ్యులతో ఏర్పడిన పార్లమెంటరీ సంఘం సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు నిన్నసాయంకాలం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోర్కెను గురించి ప్రధానితోను, రాజకీయ వ్యవహారాల సంఘం సభ్యులతోను, కాంగ్రెసు అధ్యక్షునితోను, జరిగే చర్చలలో శ్రీ రాజగోపాలరావు పాల్గొంటారు. (స.పి.)

— — — :౦: — — —

న్యూఢిల్లీ, జనవరి 31 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న హిందూకుష్ నివారణ సంఘం వారినిధి సేకరణ కార్యక్రమానికి వెండి రూపాయిల విరాళంతో ప్రారంభోత్సవం జరిపారు.

కేంద్రంతో చర్చలకు షరతులు: శంకరగిరికి బి. వి. స్పష్టీకరణ

గుంటూరు, జనవరి 31: శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్నటక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ శంకరగిరి తాను ఎవరి పనుపున కాక ఆంధ్రుడుగా పర్యటించి విషయములు స్వయంగా అవగాహన చేసుకొని రాష్ట్రపతికి ప్రధానికి నివేదించ దలచామని తెలియజేసినట్లు చెప్పారు. తాను (శ్రీ సుబ్బారెడ్డి) సి. ఆర్. పి. వారి తరలింపు, పోలీసు కాల్పుల పై న్యాయ విచారణ, డిటెన్యూల విడుదల, కొంతమంది శిక్షణ చర్యలు ఉపసంహరిస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసినట్లు తెలియజేశారు.

ఎంత త్వరగా ఆంధ్రలో పరిస్థితిని కేంద్రం అర్థం చేసుకొంటే అంత ఎక్కువ మేలు ప్రభుత్వానికి, కాంగ్రెసుకు కలుగుతుందని తెలియజేసినట్లు చెప్పారు.

ప్రశాంత వాతావరణమునకు తాము సాయ శక్తులా కృషి చేస్తూన్నామని అయితే సి. ఆర్. పి. వారు వీధుల వెంట 'పరేడ్' చేయకూడదని శ్రీ శంకరగిరికి తాము స్పష్టం చేశామన్నారు.

కేంద్ర నాయకుల వైఖరి: బి.వి. విమర్శ

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో "దేశంలో ప్రజలందరికి ఆంధ్రులు స్నేహపూర్వక వాతావరణమునకు పోరాటం తెలుసు అను కొంటాము. ఈ పోరాటంలో ఎందరివో ప్రాణాలు పోయాయి. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య పద్ధతులలో రాజ్యాంగ పద్ధతిగా కొనసాగుతోంది. కేంద్రమునకు మవుఖికంగా వ్రాత పూర్వకంగా చేసిన విన్నపములు వెనిటి వానికి శంఖం పూదినట్లు అయ్యాయి. ఎక్కడో అక్కడ రోజూ పోలీసు కాల్పులు జరుగుతూనే ఉన్న విషయం అందరికీ తెలిసినదే. ఆంధ్రలో ప్రభుత్వం స్థంభించినప్పటికీ కేంద్ర నాయకుల నిర్లక్ష్య వైఖరి శోచనీయం. ప్రధాని పరిస్థితిని అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రం ప్రకటించక పోవడం దురదృష్టకరం. ఈ పరిస్థితులలో ప్రజాస్వామ్యములో నమ్మకమున్న వారందరినీ మాయొక్క న్యాయబద్ధమైన ప్రత్యేక రాష్ట్ర సాధనలో తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు. (స్వ.వి)

— — ౦ — —

ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుల సభ

న్యూఢిల్లీ, జనవరి 31: కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరం తన కార్యక్రమాల అమలులో సాధించిన ప్రగతి, పార్టీ నిర్వహణ, ప్రభుత్వ నిర్వహణ, ప్రణాళిక కార్యక్రమాల మధ్య సమన్వయానికి సంబంధించిన సమస్యలు వేడెక్కడ ప్రారంభమవుతున్న కాంగ్రెస్ నాయకుల సమావేశంలో చర్చించబడతాయి.

కార్యవర్గ సభ్యులు, ఆర్థిక శాఖలను చూసే కేంద్ర మంత్రులు, కాంగ్రెస్‌ముఖ్యమంత్రులు పి. సి. సి. ల అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఆంధ్ర సమస్య పై ఈ సమావేశంలో చర్చ జరుగుతుందా అని అడగ్గా ఆ సమస్యపై సూక్ష్మంగా చర్చ జరగవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ నిన్నఇక్కడపత్రికావిలేఖరులకు తెలియజేశారు.

విజయవాడలో 1 నమహిళల ఊరేగింపు

విజయవాడ, జనవరి 31 : ఫిబ్రవరి 1వ తేదీన విజయవాడలో జరిగే మహిళల పూరేగింపులో పాల్గొనవలసినదిగా మాంటిసోరి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, బిషప్ అజరయ్య, హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మహిమ్రత, మేరీ స్టెల్లా కాలేజి ప్రిన్సిపాల్ మదర్ ప్రావిన్సియాస్, పి. ఎస్. ఎం. మహిళల హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి హై. ఎస్. బి. మనోరంజని, శ్రీ తేలప్రోలు భానయ్య ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వి. ఎల్. ఎల్. సరళాదేవి, బెజవాడ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె. ఎస్, కృష్ణకుమారి న్యాయవాది శ్రీమతి ఎస్. మల్లికాంబ విజ్ఞప్తి చేశారు.

పట్టణ కార్యాచరణ సమితి పిలుపుపై ఈ పూరేగింపు జరుగుతోంది. పూరేగింపులో పాల్గొనవలసినదిగా పట్టణంలోని ఇతర ప్రాంతాలలోని మహిళలకు, ఉపాధ్యాయినులకు, విద్యార్థినులకు వీరు విజ్ఞప్తి చేశారు. పూరేగింపు 1వ తేదీ సాయంకాలం 3 గంటలకు పి. డబ్ల్యు. డి. మైదానంనుంచి బయలుదేరుతుంది. సాయంకాలం 5-30కు ఈ మైదానంలో జరిగే బహిరంగసభలో జనసంఘం నాయకుడు శ్రీ వాజపాయి, ప్రభృతులు మాట్లాడతారు.

కాంగ్రెస్ నాయకులపై విమర్శ తగదు

విజయవాడ, జనవరి 31 : ఆంధ్ర కాంగ్రెసు నాయకులను కాంగ్రెసును విమర్శిస్తూ యువజన కాంగ్రెసు పేరుమీద ప్రకటనలు ఇచ్చే కొందరి ప్రకటనలకు ఆంధ్ర ప్రజాపీఠం మోసపోరాదని కాకాని బ్రిగేడ్ అధ్యక్షుడు శ్రీఅలపాటి శివాజి, ఆంధ్రరాష్ట్ర యువజన కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఆంధ్ర మోహనరెడ్డి, కాకాని బ్రిగేడ్ ఆర్గనైజర్లు శ్రీయుతులు అక్కినేని సుభాష్‌చంద్రబాస్, అడుసుమిల్లి జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

"85 మంది కాంగ్రెసు శాసనసభ్యులు 30 మంది కాంగ్రెసు శాసనమండలి సభ్యులు, 16 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కాంగ్రెసుకుచెందిన జిల్లాపరిషత్తు అధ్యక్షులు, మితి అధ్యక్షులు ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని బలపరుచుటవల్లనే రాష్ట్రంలో నరసింహారావు ప్రభుత్వం పడిపోవడం, రాష్ట్రపతిపాలన రావడం జరిగింది అని కూడా వారు తమ ప్రకటనలో తెల్పారు.

ఉద్యమము ప్రారంభమైన రోజునుండి ప్రతి రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగ్‌లుజరుగుతూ వుంటే ఆంధ్ర కాంగ్రెస్ నాయకత్వాన్ని విమర్శించే వీరు ఏ వాడైనా ఒక పికెటింగ్‌లోనైనా పాల్గొన్నారా అని వారు ప్రశ్నించారు. నాయకత్వం తమ చేతులలో లేదని ఈర్ష్యతో ఈ రకమైన ప్రకటనలు యిచ్చేవారి చర్యలను కనిపెట్టి తీవ్రంగా ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారి వాడుకకు — మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు. తెలుపు. కాకి. బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు చావులు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మి జనరల్ స్టోర్స్

బిసెంటు రోడ్డు విజయవాడ-2.

సినిమా

మమతాలో శోభన్

"కాలం మారింది" యీ కాలానికి తగిన చిత్రం కాదు, అంటూనే ప్రజలు ఆ చిత్రం పట్ల ఆదరణ చూపించడం వల్లనే, మరింత ప్రదర్శింప బడుతూ వుంది. యావత్ భారతంలో 1972లో "అంటరాని తనం' ప్రధాన అంశంగా గల ఏకైక చిత్రం "కాలం మారింది,' పత్రికా రచయిత వాశిరాజు ప్రకాశం నిర్మించిన సందేశాత్మక చిత్రం యిది.

తన రెండవ చిత్రాన్ని అతి త్వరలో ప్రారంభింప బోతున్నట్లు నిర్మాత ప్రకాశం చెప్పారు.

'ఏంతో బిజీగా వుంటూ కూడా, శోభన్ బాబు నాకు కాల్‌షీట్లు యిస్తానన్నారు. ఆయన నాకు ఎంతగానో సహాయ పడుతున్నారు. అలాగే లక్ష్మీ పిలింస్ శివరామ కృష్ణయ్య నాకు యిస్తున్న ప్రోత్సాహం ఎన్నటికీ "మరవ లేను" అన్నారు వాశిరాజు.

మమతా బ్యానర్‌పై నిర్మింపబోయే చిత్రానికి కె. విశ్వనాథ్, దర్శకుడు. మాటలు బొల్లిముంత వాస్తారు. కథానాయికగా శారద నటిస్తుంది "నేనూ నిర్మించే ప్రతి చిత్రంలో శోభన్ తప్ప మరొకరు వుండరు' అన్నారు ఆయన వల్ల లాభం పొందిన "కాలం మారింది" నిర్మాత.

సెహభాష్. కృష్ణా!

జై ఆంధ్రా! అన్న నినాదంతో ముందుకొచ్చిన మొదటి నటుడు కృష్ణ. ఈ జై ఆంధ్ర ప్రయోగానికి కొందరు వివరితార్థాలు తీశారు.

తెలంగాణా ప్రజలుకూడా ప్రత్యేకరాష్ట్రం కోరుతున్న తరుణాన, యీ శబ్ద ప్రయోగం చెయ్యడంలో యిమడమంతైనా తప్పులేదు.

మన మంతా ఒకే పాలన క్రింద,అన్యోన్యానురాగాలతో యింతకాలం వున్నాం. ఇప్పుడు రెండుగా విడిపోదామనుకుంటున్నాం. స్నేహంగా విడుగాపడం తప్ప మరొక మార్గం గోచరించడం లేదు.

ఏ ప్రజల ఆదరణ, అభిమానం తమ్ము యింత వాడ్నిగా చేశాయో అలాంటి ప్రజలు విపక్షణా రహితమైన తుపాకీ కాల్పులకు గురి కావడం చూస్తూ వూరుకోవడం చేతగాదు కృష్ణకు. అందుకే ప్రజల్లో తనుకూడా ఒకడని భావించి, జై ఆంధ్రా అన్నాడు. అతగాడు చేసినది గర్వించదగినదేగాని, గర్హించవలసినది కాదు. బ్రవో కృష్ణా, గో అహెడ్!

ఆంధ్రా విడిపోవడం అందరికీ యిష్టమే

ఆంధ్రా, తెలంగాణా, వేరు పడడం సమిమా పరిశ్రమలో అందరికీ యిష్టమే.

కొందరు ప్రకటనలద్వారా తెలుపుతున్నారు. మరి కొందరు ఆ ప్రకటనలకు తమ మద్దతును తెలుపుతున్నారు.

ప్రజాభిమానం, ప్రజాదరం చేత ఎంతో వాళ్ళు అయిన సినిమావాళ్ళు, తమ అవసరత్యానికి కారకులయిన ప్రజాకోటి కోరే సమంజసమైన విభజనను సమర్థించకుండా వుండగలరా?

సినిమా పరిశ్రమ వారు ప్రజా నాడికి ఎప్పుడూ సహాయ కారులుగా వుండగలరు. ఇప్పుడూ అంతే. ప్రజలకు పరిశ్రమ వ్యక్తుల సానుభూతి సహకారం, సహాయం ఎంతేని వుంది.

—శ్రీవిశాఖ.

'నిండు కుటుంబం' తో జమున

ఫిబ్రవరి 15 వరకు సమ్మె చేయాలి

ఉపాధ్యాయ వర్గానికి శ్రీ కె. కోటేశ్వరరావు విజ్ఞప్తి

బందరు, జనవరి 31 : ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం ఆదేశానుసారం రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలనుండి, కళాశాలలవరకు అన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయులందరూ ఫిబ్రవరి 2 నుండి 15వరకూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, శాసన మండలి సభ్యులుఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులూ, శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు మొన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

15వ తేదీలోగా తిరిగి "ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం' సమావేశమై పరిస్థితిని సమీక్షించి అటుపై కార్యక్రమం రూపొందించగలదని ఆ ప్రకటనలో తెలియచేశారు.

పి. డబ్ల్యు. డి. సిబ్బంది నిరవధిక సమ్మె

విజయవాడ, జనవరి 31 : తాము చేస్తున్న సమ్మెను నిరవధికంగా పొడిగిస్తూ పబ్లిక్‌వర్క్స్ షాప్స్ (సూపర్వయిజరీ సిబ్బంది) అసోసియేషన్ నర్వసభ్య సమావేశం నిన్న తీర్మానించింది. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై సమ్మె జరుగుతున్న ఉద్యోగసంఘాలతోపాటు ఈ నెల 9 నుంచి 31 వరకు తలపెట్టిన సమ్మె కాలాన్ని, ప్రభుత్వ దృష్టిలో ఏ విధమైన మార్పు రానందున, అందరితోపాటు నిరవధికంగా పొడిగించాలని తీర్మానించారు.

ఎన్. జి. ఒ. ల, తదితర ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ మండలిలో కలియుటకు సమ్మెకాలంలో ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి అధికారం ఇస్తూ ఆయిదు గురుసభ్యులతోఒకఉపసంఘాన్నినియమించారు.

హైదరాబాద్ నుంచి బ్రహ్మానందరెడ్డి పయనం

హైదరాబాద్, జనవరి 31 : ఆరవ ఆర్థిక వివారణ సంఘం అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంపై ఇక్కడ రెండు రోజుల పాటు కాంగ్రెసు వాదులతో జరిపిన సంప్రదింపులు ముగించుకుని బొంబాయి బయలుదేరి వెళ్లారు. తాము ఇక్కడ జరిపిన సంభాషణలను గురించి ఆయన రాష్ట్రపతికి ప్రధానికి నివేదించవచ్చు.

సమైక్యవాదులు, వేర్పాటువాదులు అయినటువంటి పలువురు కాంగ్రెసువాదులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఇక్కడ కలుసుకున్నారు. శాసనసభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి, పార్లమెంట్ సభ్యుడు శ్రీ వి. బి. రాజు, శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి, తెలంగాణా ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ జె. చొక్కారావు (వీరందరూ ఉన్నతాధికారసంఘంలో సభ్యులు), ఆయనను కలుసుకున్నవారిలో ఉన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేఖరులతో ప్రజలకు సమాధానమిస్తూ, సమైక్యాన్ని గురించి మాట్లాడినంతమాత్రాన దాన్ని రక్షించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. మీ అనుచరులకు (వారిలో కొందరిప్పుడు వేర్పాటువాదులైనవారు) ఏమైనా సలహా ఇచ్చారా అని అడగ్గా వాళ్లకి సలహాలు అవసరం లేదని శ్రీ బ్రహ్మ

గంటల పంచాంగం

శ్రీవరీధావినామ సం. పుష్య బహుళ త్రయోదశి 1973 ఫిబ్రవరి 1 గురువారం బహుళ త్రయోదశి వ. 12–41, పూర్వాషాఢ సా. 4–19, వర్జ్యం రా. 12–55 ల 2–38 కు. 1973 ఫిబ్రవరి 2 శుక్రవారం బహుళ చతుర్దశి వ. 2–03, ఉత్తరాషాఢ సా. 6–07, వర్జ్యం రా. 10–20 ల 12–01 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరివరించిన
వరవారి యప్రియము తా మవంబున కగు డా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము.)

శ్రీ వరీధావినామ. పుష్య బహుళ త్రయోదశి
గురువారం

ప్రజా ప్రతినిధుల కర్తవ్యం

ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమం నాయకులని కేంద్రంలో నాయకులు కొందరు మంతనాలకోసం ఢిల్లీకి రమ్మని పిలుస్తున్నారుట. ఈ సందర్భంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారి పేరు కూడా తరుచు వినబడుతున్నది.

భారతదేశంలో రాష్ట్రపతికి ప్రత్యేక స్థానం ఉన్నది. ఈ పదవిని అలంకరించే వ్యక్తి రాజకీయాలకి అతీతులుగా ఉండాలని అందరూ అంటూనే ఉన్నారు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకూడా భారత దేశంయొక్క రాష్ట్రపతి అధికారాలు బ్రిటిషు రాజు లేక రాణికి ఉండే అధికారాల వంటివే అన్నారు. పార్లమెంటు ఇచ్చిన బలంతో ప్రధానమంత్రి రాష్ట్రపతి చేసితీరాలని రాజ్యాంగం బాగా తెలిసినవారు కొందరు అంటారు. కేంద్రప్రభుత్వంలో ఎంతోకొంత పేరుకల ఆంధ్ర మంత్రులు ఇద్దరు ఉన్నారు. ఆంధ్రప్రాంతంలో చెలరేగిన ఉద్యమం గురించి వారేమీ పట్టించుకున్నట్లు కనిపించదు. వీరికి లేని శ్రద్ధాసక్తులని రాష్ట్రపతి ప్రకటిస్తున్నారంటే వారు ఆంధ్ర ప్రాంతంలో జరుగుతున్నదంతా చూసి ఎంత ఆందోళన చెందుతున్నారో ఊహించవచ్చు; వారి ఆందోళన వలన మాత్రమే కాక కాంగ్రెసు పార్టీలో సర్వాధికారాలు కల ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఇష్టాయిష్టాలని బట్టికూడా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారు చొరవ తీసుకుంటున్నా రన్న వార్తలు వెలువడినా ఆశ్చర్యపడ నక్కర లేదు. తెలుగువారే అయిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పట్ల తెలుగు ప్రజలలో అత్యధిక సంఖ్యాకులకి అమితమయిన భక్తి, గౌరవభావాలు ఉన్నాయి. తగిన సందర్భాలలో ఈ భావాలని వారందరూ ప్రకటించవలసినదే.

అయితే, ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలని తీసుకొనగలిగినవారు ప్రజాస్వామ్య పద్ధతులప్రకారం విన్నికయిన ప్రధానమంత్రి మాత్రమే. అందరి భక్తి గౌరవాలనీ చూరగొన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గారి ప్రపక్తి తెచ్చి కొందరు కేంద్ర నాయకులు ఆంధ్ర ప్రజల తరపున మంతనాలు జరుపటానికి వచ్చిన వారిని మొహమాటమి పెట్టి ప్రమాదం ఉన్నది. 'పెద్ద మనుష్యుల వప్పందం' కొందరు పెద్దనాయకులు పలుకుబడిని వినియోగించటంవలననే సాధ్యంఅయింది. ప్రధానమంత్రిపేర వెలువడిన 'పంచ మాత్ర పథకాన్ని' ముందు స్తుతించినవా రందరూ ప్రజల ఆగ్రహాన్ని చూసిన తరువాత దానిని తోసివుచ్చారు. ఇప్పుడు ఆంధ్ర ప్రజాప్రతినిధులుగా మంతనాలు జరుపటానికి ఉద్యుక్తులవుతున్న వారు ఆంధ్రప్రాంతం ప్రజల ప్రాథమిక హక్కుల సంరక్షణ ఒకటే తమ ధ్యేయమన్న నంగతిని ఒకక్షణంకూడా మరిచి పోరాదు. ఇది ఏ విధంగా నీలు అవుతుందో కూడా ఆంధ్రదేశంలో జరుగుతున్న ఉద్యమం స్పష్టంగా తెలుపుతున్నది.

త్రిపురారి

తృతీయ సర్గ

అథ సా హరిశార్దూలం
ప్రవిశంతం మహాబలం
నగరీ స్వేనరూపేణ
దదర్శ పవనాత్మజమ్. 2

తరువాత లంకలో ప్రవేశిస్తూన్న ఆ మహాబలుణ్ణి పవననందనుణ్ణి లంక దివ్యరూపాన్ని ధరించి చూసింది. (లంకా నగరానికి అధిష్ఠానదేవత. అదే 'కోటశక్తి' అని పురాణప్రసిద్ధి. ఆదేవత నిజరూపము ధరించి చూసిందన్నమాట.)

సా తం హరివరం దృష్ట్వా
లంకా రావణ పాలితా
స్వయంమేవోత్థితా తత్ర
వికృతాన న దర్శనా. 21

రావణపోషణలోవున్న ఆ లంక హనుమంతుణి చూసి వికారమైన ముఖంతో అక్కడికక్కడ స్వయంగా లేచింది. (ఎవరి ప్రేరణాలేక లేచింది. తాను లంకకి అధిదేవత కనక కొత్త వారికి ప్రవేశం యివ్వదు.)

పురస్తా త్కపివర్యస్య
వాయుసూనో రతిష్ఠత
ముంచమానా మహానాద
మబవీ త్పవనాత్మజమ్. 22

ఆలా లేచి లంక పెడబొబ్బ పెట్టి హనుమంతుని ముందు నిల్చుని యిలా అన్నది.

కస్త్వం కేన చ కార్యేణ
ఇహ ప్రాప్తో వనాలయ!
కథయస్వేహ యత్తత్త్వం
యావత్ప్రాణా ధరంతి తే. 23

న శక్యం ఖల్వియం లంకా
ప్రవేష్టుం వానర! త్వయా
రక్షితా రావణబలై
రభిగుప్తా సమంతతః. 24

ఎవరు నువ్వు వానరా! ఏ పనిమీ యిక్కడికి వచ్చావు? నీ ప్రాణాలు ఎగిరిపోకముందే ఉన్నది ఉన్నట్టు చెప్పు లోనికి వెళ్లాలనుకొంటున్నావు కాబోలు [illegible] రావణ బలాలు అంతటా ఎలా కాపాడుతున్నాయో చూడు.

అథ తా మబ్రవీద్వీరో
హనుమా న గత స్త్రీతాం
కథయిష్యామి తే తత్త్వం
యన్మాం త్వం పరిపృచ్ఛసి, 25

కాత్వం విరూపనయనా
పురద్వారే తిష్ఠసి
కిమర్థం చాపి మాం రక్షస్యా
నిర్భర్త్సయసి దారుణా 26

ఆలా ముందువున్నవి అడిగిన లంకను పరీక్షగా చూశాడు. సరే! నా నమస్కారం అడిగావు. జనే వెళ్లనుగాని నువ్వెవరు? వికారంగా [illegible] కల్లా, పళ్లా—అహా... ఎందుకి [illegible] దగ్గర నావు? నన్నెందు కిలా [illegible] కుని బెదిరిస్తున్నావు? నీకంగతేం టో ముందు చెప్పు అన్నాడు (సశేషం)

ముగ్గురు మూర్ఖులు

నాయకులున్నారు జాగ్రత్త!

'మన ప్రాంతంలో యిప్పుడు జరుగుతున్న ఉద్యమంవల్ల ప్రజలు రకరకాల యిబ్బందులు పడుతున్నారు' అన్నాడు చిదంబరం.

'ప్రజలు యిప్పుడు రకరకాల యిబ్బందులు పడుతున్నమాట నిజమే కాని యీ పరిస్థితిలో యింకోరకం హెచ్చరిక చెయ్యవలసిన అవసరం చాలా ఉన్నది' అన్నాడు చూడామణి.

'ఏమిటా యింకోరకం హెచ్చరిక?' అని ప్రశ్నించాడు చంచల్రావు.

'నాయకులున్నారు జాగ్రత్త!' అని ప్రజలను హెచ్చరించాలి.'

'బస్సుల్లోను, రైలు పెట్టెల్లోను, దొంగలున్నారు జాగ్రత్త!' అనే హెచ్చరికలు ఉండడం మనకు తెలుసును గాని 'నాయకులున్నారు జాగ్రత్త!' అనే హెచ్చరికను యింతవరకూ యెక్కడా చూడలేదు. ఇప్పుడు యీ రకం హెచ్చరిక చెయ్యవలసిన అవసరం యేమిటి వచ్చింది?'

'దొంగలున్నారు జాగ్రత్త!' అని దొంగల గురించి ప్రజలను యెందుకు హెచ్చరించాలి?' అని తిరిగి ప్రశ్నించాడు చూడామణి.

'ప్రజలు అజాగ్రత్తగా ఉంటే వాళ్ళ వస్తువులను దొంగలు అపహరిస్తారు కనుక' అన్నాడు చిదంబరం.

'అలాగే ప్రత్యేక రాష్ట్రంకోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రజలు అజాగ్రత్తగా ఉన్నట్లయితే నాయకులే వాళ్లను మోసం చేయవచ్చును' అన్నాడు చూడామణి.

'నాయకులు కూడా ప్రజలతోపాటు ఉద్యమంలో పాల్గొంటూ, ప్రత్యేక రాష్ట్రం కోసం కృషిచేస్తున్నారు కదా? అటువంటప్పుడు నాయకులే ప్రజల్ని మోసం చేయవచ్చునని నువ్వు యెలాగ చెప్పగలవు?'

'నాయకులందరూ ప్రజల్ని మోసం చేస్తారని నేను చెప్పడం లేదు. కొంత మంది నాయకులు త్రికరణశుద్ధిగానే ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తున్నారు కాని మరికొంతమంది నాయకులు కేవలం పరిస్థితుల ప్రాబల్యంవల్లనే యీ ఉద్యమంలో చేరారు. అటువంటి నాయకులు ప్రజల్ని మోసంచేసే అవకాశం ఉంది. మూడు చేపల కథలో చేపల్లో మూడు రకాలు ఉన్నట్లూగానే నాయకుల్లోకూడా మూడురకాలు ఉంటారు.'

'ఏమిటా మూడు చేపల కథ?' అని చంచల్రావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు:

'పూర్వం ఒక చెరువులో అనాగతవిధాత, ప్రత్యుత్పన్నమతి, యుద్ధవిముఖుడు అనే పేర్లుగల మూడు చేపలు ఉండేవి. వాటిలో అనాగత విధాత అనే చేప భవిష్యత్తును ముందుగానే ఊహించి, దానికి తగినట్లుగా ప్రవర్తించేది. ప్రత్యుత్పన్నమతి అనేచేప యేదైనా ఆపద వచ్చినప్పుడు, సమయానుకూలంగా ప్రవర్తించి, ఆ ఆపదనుతప్పించుకొనేది. యుద్ధవిముఖుడు అనే చేప యే అలోచనా లేకుండా ప్రవర్తించేది.

ఒకనాడు కొంతమంది జాలరులు ఆ చెరువు వద్దకు వచ్చి చూసి 'యీ చెరువులో చాలా చేపలు ఉన్నాయి. రేపటిదినం వచ్చి యీ చేపలను పట్టుకొందాం' అని తమలో తాము అనుకొన్నారు.

ఈ మూడు చేపలూ ఆ సంభాషణను విన్నాయి. వెంటనే అనాగత విధాత 'జాలర్లు అనుకొన్నమాటలు విన్నారు కదా! అందుచేత మనం యిప్పుడే యింకో చోటుకు వెళ్ళిపోదాం' అన్నది.

'ఇంతకూ ఆ జాలరు రేపు రావాలి కదా! నిజంగా వాళ్ళు వచ్చినట్టయితే ఆ సంగతి అప్పుడే ఆలోచించవచ్చును' అన్నది ప్రత్యుత్పన్నమతి.

యుద్ధవిముఖుడు యీ సంభాషణను విన్నది కాని యేమీ మాట్లాడలేదు.

అనాగతవిధాత మాత్రం వెంటనే ఆ చెరువునుండి ఉన్న కాలవద్వారా మరొక చెరువు చేరుకుంది.

మర్నాడు జాలర్లు వచ్చి, ప్రత్యుత్పన్నమతిని, యుద్ధవిముఖుణ్ణి పట్టుకొన్నారు. సమయానుకూలంగా ప్రవర్తించే ప్రత్యుత్పన్నమతి వెంటనే చచ్చిపోయినదానివలె వెల్లకిల పడిపోయింది. అప్పుడు యేం చెయ్యాలో తోచక యుద్ధవిముఖుడు కొట్టుకోవడం ప్రారంభించింది. అప్పుడు జాలర్లు యుద్ధవిముఖుణ్ణి మాత్రం తమ బుట్టలో వేసుకొని ప్రత్యుత్పన్నమతిని 'చనిపోయిన చేపకదా!' అని గట్టుమీద పారేసి వెళ్ళిపోయారు. తరువాత ప్రత్యుత్పన్నమతి కొంచెంకొంచెం జరిగి తిరిగి చెరువులోనికి చేరుకొంది' అంటూ చూడామణి మూడు చేపల కథను వివరించాడు.

'మనవు చేపల కథలోని చేపలకు మన నాయకులకు పోలిక యేమిటి?' అని ప్రశ్నించాడు చిదంబరం.

'అనాగత విధాత అనే చేపలాగ కొంత మంది నాయకులు ప్రజల అభిప్రాయాలను ముందుగానే గ్రహించి యీ ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పాల్గొంటున్నారు. వారిని ప్రజల నమ్మవచ్చును.

మరికొంతమంది నాయకుల యుద్ధవిముఖుడనే చేపలాగ వాళ్ళ భవిష్యత్తును ఆలోచించుకోకుండా ఉద్వేగానికి ప్రత్యేక రాష్ట్రోద్యమానికి వ్యతిరేకిస్తున్నారు. తమ అభిప్రాయం వాళ్ళ దాచుకోవడం లేదు కాబట్టి వాళ్ళవల్ల ప్రజలకు అపాయం లేదు. ప్రజలు వాళ్లను నమ్మవలసిన అవసరం కూడా లేదు. వాళ్ళ భవిష్యత్తు వచ్చే యెన్నికలో తేలిపోతుంది.

ఇకపోతే ప్రత్యుత్పన్నమతి వంటి నాయకులు మరికొంతమంది ఉన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న యీ ఉద్యమం యొక్క భవిష్యత్తు భయపడి వాళ్లు యీ ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఈ ఉద్యమం కొంచెం తగ్గుముఖం పట్టిన తర వాత కేంద్ర ప్రభుత్వం వాళ్ళకు యేదో కొంచెం ఆశ చూపిస్తే చాలు వాళ్లు ఉద్యమానికి వెన్నుపోటు పొడవడానికిక్కూడా వెనుదీయరు. వీళ్ళను గురించే 'నాయకులున్నారు జాగ్రత్త!' ప్రజలను హెచ్చరించవలసి ఉంది. ప్రజలు యీ రకం నాయకులకు ఒక కంట కనిపెట్టి ఉంచాలి!', అన్నాడు చూడామణి 'మరి రవుండ్ టేబుల్ సమావేశం అని కొంతమంది అంటున్నారు కదా! దానికి యేమిటంటావు?' అని ప్రశ్నించాడు చంచల్రావు.

'దాన్ని గురించి మరొకసారి చెబుతాను' అన్నాడు చూడామణి.

మహేష్

వినోదం

2 శుక్ర గురువారం
శక సం. 1894 మాఘమాసం 12

నూతన వ్యవహారాలకు

ఫిబ్రవరి 1 గురువారం—మధ్యాహ్నం గం 12—41 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం4.19 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 2 శుక్రవారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది.

మేషం

ఫిబ్రవరి 1 గురువారం—మధ్యాహ్నం గం 12—41 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం 4.19 వరకు నక్షత్రం మంచిదికాదు. ధాత్రి యోగం మంచిది. తరువాత సామాన్యం సౌమ్య యోగం మంచిది. 2 శుక్రవారం తిథి మంచిదికాదు. సాయంత్రం గం6.7 వరకు నక్షత్రం సామాన్యం ఆనంది యోగం మంచిది. తరువాత మంచిది. ధూమ్రయోగం మంచిదికాదు.

వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించ వలెను.

మేషం:— వ్యాపారంలో మీరు వాంఛించినట్టు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విలువ వస్తువులు కొంటారు. సంతోషకరమైన వార్త లను వింటారు. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం:— కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. మృగశిరా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం:— ముఖ్యమైన వస్తువులు ఈదినం భద్రపరిచేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు ఆర్ద్రానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం:— వ్యాపారంలో క్రమ మీరిన అనుకూలత లభిస్తుంది. కొన్ని వ్యవహారాలు మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ఆశ్లేషానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విలువ వస్తువులు కొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య:— సామాన్యమైన పనులకు కూడా బాగా యింతోస్తి చేయవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో సుగమమాలు తగవు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. నజ్జన సాంగత్యం లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్వాతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ కార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విలువ వస్తువులు కొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. మూల నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మకరం:— సామాన్యమైన పనులకు కూడా బాగా యింతోస్తి చేయవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో సుగమమాలు తగవు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విలువ వస్తువులు కొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మీనం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విలువ వస్తువులు కొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

పాఠకుల లేఖలు

ఉద్యోగాల నెలయా—ఇంటి క్రమాల అవ్యాయాల జరగతన్నా, ఢిల్లీలో సంబరాలు జరుపుకుంటున్నా నాయకులను ఎన్ని వోళ్ల తిడుతున్నారయా! కాంగ్రెసు నాశనమవాలని ఎంతమంది తిడుతున్నారో! నోట్లో ముద్దదిగకుండా ఎంతమంది ఏడుస్తున్నారో! వాళ్ల శాపనార్థాలు పూరికే పోవు.

ఒకమనవి—సోదర, సోదరీమణులార, మనగాంధిగా మనకున్నది మన సుబ్బారెడ్డి గారే దయచేసి ఏలియంత శాంతి యుతంగా పోరాటం నలువిధములుగా నడిపించ ఈ దీన ప్రార్థన—

—శోభిస్తూ దేవరకొండ వెంకట శ్రీనివాసమూర్తి, పి. ఐ.టి.నగర్, మద్రాసు—35.

మనవి

ఆర్యా, 26వ. తా. ప్రచురించిన "విద్యార్థులపై పి. ఆర్. పి వారిదమర్దన్యం" లేఖను చదివి చాలనివారించేను. యిలా సంఘటనలు ఆంధ్రదేశంలో చాలచోట్ల జరుగుతున్నట్లు పత్రికలద్వారా, పటబంధువులద్వారా తెలియుచున్నవి. బహుశా ఆవిధంగా ప్రవర్తించుటకి వారికి ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు యిచ్చి వుండవచ్చు. నికాళ ఉక్కు కర్మాగార సందర్భంలో పి. ఆర్. పి. వారు ఆంధ్రుల ప్రాణాలు బలికొన్నారు. కేంద్రంలో కాంగ్రెసుకు అత్యధిక మెజారిటీ వుంది. ఏం చేసినా ఇందిరమ్మ ఆజ్ఞను శిరసావహించి చేతులెత్తే ఉత్సవ విగ్రహాలున్నాయి. నమ్మత

మనవి

లేఖలు రాసేవారు తమ పేరు, పూర్తి చిరునామా (తెలుగులిపిలో) ఈ కింది విధంగా రాస్తే బాగుంటుందని మనవి:

పేరు	ఊరు
చిరునామా	తాలూకా లేక జిల్లా (అవసరమయితే)

ఉదాహరణకి (కల్పితమయిన వివరాలు):

ఏ. రామారావు, విజయవాడ—10, 12, సోమారావుపేట, కృష్ణాజిల్లా.

శక

ఆ. కొండలరావు, కొత్తూరు, ఏలూరు తాలూకా, 34, బోయవీధి, పశ్చిమగోదావరి జి.

—సం

రాష్ట్రపతి పాలనకాదు

ఆర్యా! కేంద్రప్రభుత్వం ముఖ్యమంత్రిని పదవీచ్యుతునిచేసి, ఆంధ్రలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టినది. ఇది రోగం ఒకటైతే మందు ఒకటేనట్లు ఉన్నది. ఆంధ్రుల ఆందోళనకు కారణం తెలుసుకొనక కేంద్రం జాప్యం చేస్తున్నది. కాకినాడలో కాంగ్రెస్‌వారు అధిక సంఖ్యలో కాంగ్రెసుకు రాజీనామాలు ఇచ్చినా కేంద్రం పట్టించుకొనక పోవడం విచారకరము. అటు తెలంగాణా కాంగ్రెస్ లెజిస్లేటర్లు కూడా అధిక సంఖ్యలో పోర్టాటును బలపరచుచున్నారు. కావున కేంద్రప్రభుత్వమా ఉభయుల ఆందోళనను గుర్తించి రాష్ట్రమును రెండుగా చేసి ఆంధ్రుల అభీష్టమును నెరవేర్చవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్. రామకృష్ణ రెడ్డి,
అధ్యక్షుడు,
ముద్దనూరు సమితి ఉపాధ్యాయ పరిషత్తు.

కరుణ చూపించలేరా?

21—1—73 రాత్రి మన గవర్నరు గారు "పశు సంక్షేమవారోత్సవాలు" గురించి మాట్లాడుతూ పశువులను హింసించకూడదని, వాటి అభివృద్ధికి పాటుపడాలని, పశువులను హింసించుట మానవత కాదని పేర్కొన్నారు. మరి శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గారు తమ పరిపాలనలో వున్నఆంధ్ర రాష్ట్రములో అమాయక ప్రజానీకంపై అమానుషంగా అత్యాచారం జరుగుతుంటే ఎలా భరించగలుగుతున్నారు? తమ పరిపాలనలో పాటాలు చదువుకునే పసివారు పశువుల కంటే నికృష్టులని భావిస్తున్నారా? అందుచేతనే ఆయనకు ఆంధ్రలోని కాల్పులు ఆనందాన్నైనా బాధనుగ కలిగించి లేకపోతున్నాయో? అదేనా ప్రజాస్వామ్యంలోని ప్రధానమూలతత్వం? నిజంగా మనసులో మానవత్వం ఉంటే కాల్పులు ఆపించి కరుణ చూపించలేరా?

జి.యస్.ఆర్. నాయుడు
లక్ష్మీపురం
కడియా—పాండురూరు,
శ్రీకా. జి.

విజ్ఞప్తి

ఆర్యా, వృత్తిరీత్యా ఇష్టంట దేశాలంగా వున్న నాబోటి ఆంధ్రుల మహోన్నత, నిమిష నిమిషం వడేబాధ చెప్ప నలవికాదు. మనవాళ్ళు పలు బాధలు అగచాట్లపడుతున్నారే. మనం ఒకారంగా భుక్తికోసం చేరేవే అనిబాధ. ప్రాణ, మానా పష్టాల గురించి వింటుంటే బంగ్లాదేశ్‌ను, తిక్కాబాయను, కూడా పరిపిన్నవాణ్ణి. శ్రీమతి ఇందిరా ఇందిరయాలో, వ వగిరిగారు అధ్యక్ష పదవిలో మన్నప్పుడు, ఈ దేశం కరమైన నంఘటనల తెంగ ఆడబడ వల ఇండ్లలో జరగడం పిగ్గనేటం వ విషయం. ఎన్ని ఎందల ఇండ్లలో ఈజనవరి

మనవి

ఆర్యా, 26వ. తా. ప్రచురించిన "విద్యార్థులపై పి. ఆర్. పి వారిదమర్దన్యం" లేఖను చదివి చాలనివారించేను. యిలా సంఘటనలు ఆంధ్రదేశంలో చాలచోట్ల జరుగుతున్నట్లు పత్రికలద్వారా, పటబంధువులద్వారా తెలియుచున్నవి. బహుశా ఆవిధంగా ప్రవర్తించుటకి వారికి ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు యిచ్చి వుండవచ్చు. నికాళ ఉక్కు కర్మాగార సందర్భంలో పి. ఆర్. పి. వారు ఆంధ్రుల ప్రాణాలు బలికొన్నారు. కేంద్రంలో కాంగ్రెసుకు అత్యధిక మెజారిటీ వుంది. ఏం చేసినా ఇందిరమ్మ ఆజ్ఞను శిరసావహించి చేతులెత్తే ఉత్సవ విగ్రహాలున్నాయి. నమ్మత

దురదృష్టం

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యిప్పటికీ మన ప్రజల అభిమతాన్ని గుర్తించి, మన్నించకుండా, ఈ ఉద్యమము అభ్యుదయానికి వ్యతిరేకమంటూ, తమకు వ్యతిరేకమంటూ మాట్లాడటం హాస్యాస్పదం. పర రాజ్య దురాక్రమణా ప్రతిఘటన కుద్దేశింపబడిన భారత సేనా వాహిని, సొంత ప్రజలను హత్యచెయ్యడం ఆంధ్రుల దురదృష్టం.

(సికిందరాబాదు) కపిలేశ్వరరావు.

పెట్రోలు అన్వేషణ

ఆర్యా, "పెట్రోలు అన్వేషణ" అను శీర్షికక్రింద జనవరి 11 వ తేదీన ఆంధ్రపత్రికలో మీరు వ్రాసిన సంపాదకీయం చదివాను. మన జాతీయార్థిక వ్యవస్థలోని అతి ముఖ్యమైన విభాగం గురించి ప్రత్యేకించి మనదేశం స్వయం సమృద్ధికై కృషి చేస్తూన్న యీ తరుణంలో యీ విషయాన్ని చర్చించడం అతి సమంజసంగా వుంది.

పెట్రోల అన్వేషణకై "కావలసిన సామగ్రీ, అనుభవమూ ప్రపంచంలో అమెరికన్ సంస్థలకు మాత్రమే వున్నట్టు తెలిసినా" భారత ప్రభుత్వం ఆ సంస్థల సహకారం నువ్వనటం పేర్కొనడం జరిగింది. జాతీయ ప్రయోజనాల కనుగుణంగా వుండి దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేటట్లయితే యే దేశంతోనైనా పారిశ్రామిక ఒప్పందాలను చేసుకోవలసిందే.

అయితే మన దేశ మానవ పరిశ్రమాభివృద్ధి విషయంలో అమెరికన్ బ్రిటిష్ తదితర పాశ్చాత్య దేశాల సంస్థలు విధించిన షరతులు మన దేశ ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. తమకు విస్తృతమైన రాయితీలను ఉదారంగా యివ్వాలనీ, మన మానవ సంపదను దీర్ఘకాలంపాటు లీజు కివ్వాలనీ, క్రొత్త బావులపై తమకే పూర్తి అజమాయిషీ ఉండాలనీ, మానవ అవ్యవస్థ, మానవ అభివృద్ధి కార్యక్రమంలో భారత ప్రభుత్వం ఏలాంటి జోక్యమూ పెట్టుకోగూడదనీ, ఎట్టి పరిస్థితులలోనూ మానవపరిశ్రమను జాతీయం చేయరాదనీ, తమ పెట్టుబడినీ లాభాలనూ స్వేచ్ఛగా తమ దేశానికి తరలించుకొనే అవకాశం యివ్వాలనీ, పాశ్చాత్య దేశాల సంస్థల కోరాయి. భారతీయులకు ఋణం నిచ్చేందు కవి అంగీకరించలేదు. ఇలాంటి షరతులను భారతదేశం తోసిపుచ్చాక, మన దేశంలో అనేక మానవ వనరులే లేవనీ, పెట్రోలియం పరిశోధనకై వెచ్చించే అధిక పెట్టుబడుల భారత దేశానికి నష్టదాయక మవుతాయనీ, మానవ పరిశ్రమ నిర్వహణకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం మనదేశంలో లేదనీ, యింకా యిలాంటివే ఎన్నో వాదనలనూ, కట్టు కథలనూ అని ప్రచారంలోపెట్టాయి.

కాగా ప్రభుత్వరంగంలోనే జాతీయ మానవ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేందుకూ, మానవ బావులను త్రవ్వి మానవుడే తోడి, రవాణా చేసి, బద్ధి పరచి అమ్మకం చేసే పనులలో సాయపడేందుకూ, యంత్రసామగ్రి పరికరాలూ, తమ నిపుణుల బృందాలను పంపేందుకూ, వారిచే భారతీయులకు శిక్షణ నిప్పించేందుకూ సోవియట్ యూనియన సంసిద్ధత తెలియచేసింది. భారత జాతీయ ప్రయోజనాల కనుగుణమైన సోవియట్ సాయాన్ని మనం అంగీకరించాం.

భారతీయ మానవ మార్కెట్‌పై తమ పెత్తనం పోతుందేమోనన్న దుర్బుద్ధితో పాశ్చాత్య మానవ సంస్థలు అనేక బాధలు యిస్తూండగా సోవియట్ సాయంతో కాంబే, అంక్లేశ్వర్, కలోల్, నవాగాం, కోశాంబ, కడి, ధాల్కా, కథన, మెహ్సానా తదితర ప్రాంతాలలో పరుగనా మానవ గనులను కనుగొనడమూ, బరవుసీ, కోయాలీలవద్ద మానవ పరిశుద్ధి కర్మాగారాలను నిర్మించుకోవడమూ జరిగింది. సోవియట్ యూనియన్, పాశ్చాత్య మానవ కంపెనీలకి లాభాలలో వాటా కోరలేదు.

వాస్తవా లిలా ఉండగా, భారతీయ మానవ పరిశ్రమాభివృద్ధికి "అమెరికనుల అన్వేషణా సామగ్రీ, అమెరికనుల అనుభవమూ" మన కేం ఒరగబెట్టింది?

కె. వినయచంద్ర,
19, ఆర్కాట్ మొదలిరోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు 17.

"ఇటువంటి కోరికలతో మమ్మల్ని హింసపెట్టాడు అని చెప్పానా!"

"టంగుటూరి మాట తెలుగు బాట"

ఆంధ్రులంటె హైదరాబాదువంటి
అంధులంచు అతుకుబొంత లంచు
పొండటంచుచెప్పె రోజాచ్చె గదర
తలలువాల్చి తిరుగు గతిపట్టె వినర:
టంగుటూరి మాట తెలుగు బాట

"అడదాకనూడా తడదాకనూడా
పోరుగల్లు మంది హైదరాబాదు మనదే"
మాటలైతే దాటె కోటలెన్నో
వాతలైతె నిండె వీపునిండ
టంగుటూరి మాట తెలుగు బాట.

టంగుటూరి సూర్యనారాయణరావు,
విజిటింగ్ ఫెలో,
గోఖలే ఇన్‌స్టిట్యూట్,
ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్
పూనా—4.

ముల్కీ నిబంధనలు అర్థమూనాని ప్రభుత్వము

ఆర్యా, 8—12—1973 వ తేదీ ఆకాశవాణి ప్రాంతీయ వార్తలలో ముల్కీ నిబంధనలు విద్యుత్తు పనివారికి వర్తించవు అని ప్రభుత్వము వారు చెప్పిరి. అందు వలన 1—1—1973 నుండి విద్యుత్తు పనివారు సమ్మె విరమించి పనిలో చేరినారు. విద్యుత్తు పనివారు దాదాపు ఒకనెలనుండి సమ్మె చ

కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి: లచ్చన్న విమర్శ

నెల్లూరు, జనవరి 31: కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానం ఆంధ్రలో ఎవరినీ మోసపుచ్చజాలదని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షవర్గ సభ్యుడు శ్రీ గొతు లచ్చన్న నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఆంధ్రదేశ మంతటా నిరక్షణా రహితంగా జరుగుతున్న ఆరెస్టులను ప్రత్యేకించి శ్రీయుతులు జి. సి. కొండయ్య, శోభనాద్రి, మల్లిఖార్జునరావు, డా. కృష్ణ చంద్ర ప్రభృతుల అరెస్టులను ఆయన గర్హించారు.

రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఒక వర్గం ప్రకారం తుపాకికాల్పులు జరిపిస్తూ, చర్చల నిమిత్తం రాష్ట్రపతి కుమారుడు శ్రీ శంకరగిరిని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని పంపిందని ఆరోపించారు.

ఉద్యమంలోచేరినవారు ఎవరూ జారుకొనరని తాము ఆశిస్తున్నామనీ, ఆట్లా జారుకున్నవారు ప్రజలకు ప్రధాన శత్రువులని శ్రీ లచ్చన్న అన్నారు. లక్ష్యసిద్ధికోసం సమైక్యంగా పోరాటం జరపాలని ప్రజలందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉభయ ప్రాంతాల్లో పలుచోట్ల రైళ్ల అటకాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 : ఆంధ్ర ప్రాంతానికి పరిమితంగా వుండిన ఆందోళన యిప్పుడు తెలంగాణా ప్రాంతంలోకి కూడా వ్యాపించింది. రైల్వే ఆస్తుల ధ్వంసం, రైళ్ల నిలుపుదలకు సంబంధించిన సంఘటనలు ఉభయ ప్రాంతాలలోను జరిగినట్లు నిన్న ఇక్కడకు తెలియవచ్చింది.

విజయవాడలో ఆందోళనకారులు, స్టేషనులో సిబ్బంది పనిపదలి పోయేట్లు చేశారు. వారు ఉత్తర, దక్షిణ కాబిన్‌లలో ప్రవేశించి ఇరిద్దేన, అధునాతన మైన సిగ్నలింగ్ పరికరాలను ధ్వంసం చేశారు. తేలప్రోలు, పెదవుట పల్లి స్టేషన్‌ల మధ్య, నూజివీడు మహాపాన రైలు మార్గంపై అవరోధాలు పెట్టడం వల్ల మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిల్వివేత సంభవించింది. పూళ్ల స్టేషన్‌వద్ద సిగ్నల్స్ పూర్తిగా ధ్వంసం చేయబడ్డాయి.

తెలంగాణా ప్రాంతంలోని కాసముద్రం, తడల పూసపల్లి స్టేషన్‌ల మధ్య ఆందోళనకారులు నేడు కాజీపేట, విజయవాడ పాసింజర్‌ను నిల్చివేసి హెడ్ సైడ్‌లను తెగగొట్టారు. మహబూబాబాద్‌వద్ద ఆందోళనకారులు రాళ్లురువ్వి కాబిన్‌లను పడుచేశారు. సికింద్రాబాద్— కాజీపేట సెక్షన్‌లోని మనూరు స్టేషన్‌ను మూసివేయవలసిందని ఆందోళనకారులు కోరారు. టిక్కెట్లు అమ్మకానికి అవరోధం కలిగించారు.

రైల్వే మార్గాలకు ఆటంకాలు

విజయవాడ, జనవరి 31: నిన్న పుదయం విజయవాడ దక్షిణ క్యాబిన్ వద్ద ఆందోళనకారులు సిగ్నలింగ్ రిలే పరికరాలకు నష్టం కలిగించారు. లోకోషెడ్ వద్ద పికెటింగు చేశారు. నిన్న సాయంకాలం పెదలపుటపల్లి తేలప్రోలుల మధ్య ఒక గూడ్సురైలును అటకాయించగా అధికారులు చేసేది లేక దానిని వెనక్కి పెద్దఅవుటపల్లి తీసుకుపోయారు.

మొన్న రాత్రి ఆందోళనకారులు పెదఅవుటపల్లి గన్నవరంల మధ్య రైలు పట్టాలపై అటంకాలు పెట్టారు. హావురా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు పాలా అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. ఈ అటంకాల ఫలితంగా హావురా—మద్రాసు మెయిలు 210 నిమిషాల ఆలస్యమైంది. పూళ్ల తేలప్రోలు స్టేషన్‌ల మధ్య ఆందోళనకారులు సిగ్నలింగ్ పరికరాలు కాల్చివేశారు. నిడమానూరు రామవరప్పాడుల మధ్య ఫిష్ బోల్టులను తొలగించారు.

ప్రధాని చిత్రపటాల దహనం

ఈ పట్టణంలోని సిండికేట్‌బ్యాంకు శాఖనుంచి, కలెక్టరు కార్యాలయం నుంచి ఉద్యమకారులు ప్రధాన మంత్రి చిత్రపటాన్ని పయటకుతెచ్చి, చెప్పులతోకొట్టి, ఆ తరువాత తగులబెట్టారు. కాకినాడ సమావేశం తీర్మానాన్ని ఆనుసరించి ఆంధ్రసేనవారు పట్టణంలోని బ్యాంకుల నన్నిటినీ నిన్న మూయించివేశారు. (స్వ. వి.)

కావలిలో 50 బస్సులతో ఊరేగింపు

కావలి, జనవరి 31 : కావలి కార్యాచరణ సంఘం వారు 50 కతటాలతో పెద్ద ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపు 150మైళ్లు సాగింది. మహిళలు విద్యార్థులు, అధ్యాపకులు, వ్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ఎన్. జి. ఓలు, వర్తకులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు ఊరేగింపునకు అధ్యక్షం వహించారు. శ్రీయుతులు జి. సుబ్బనాయుడు, తోట రామమూర్తి, అయ్యపరెడ్డి, నూనె సుబ్రహ్మణ్యంలు కూడ వాకత్వం వహించారు. బస్సులను జై ఆంధ్ర పతాకాలతో అలంకరించారు. సి.ఆర్.పి.ని వెంటనే ఉపసంహరించాలని, కాల్పులను ఆపివేయాలని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. అయిదు వేల మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

—— ——:o:—— ——

ఆది, సోమ వారాల్లో రాజమండ్రి సంఘటనలు

రాజమండ్రి, జనవరి 31 : ఆదివారం రాత్రి పోలీసు కాల్పులలో గాయపడిన బొజ్జా సూర్యప్రకాశం (20) ఆ రాత్రి మరణించారు. పొత్తికడుపులో శస్త్ర చికిత్స జరిగిన తరువాత మరణించారు. బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. కోటిలింగాలు వద్ద అంత్యక్రియలు జరిగాయి.

విద్యుత్‌బోర్డులో ఉద్యోగం చేసేవారాయన. ఆదివారంసాయంత్రం6గంటలనుండిసోమవారం ఉదయం 9 గంటల వరకు, సోమవారం సాయంత్రం 5 గంటలనుండి మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

ఇక్కడకు అదనపు సైన్యాలను రప్పించి పట్టణంలో సైనిక విన్యాసం చేయించారు. లాటీలతో కొట్టినట్లు పెక్కుమంది చెబుతున్నారు. గత సాయంత్రం ఒక విధిలో టార్చిలైట్ సిగరెట్ల వ్యాసుకు నిప్పుపెట్టినట్లు తెలుస్తున్నది. ఆదివారం రాత్రి కళాశాల సమీపంలో గాలిలోకి పోలీసులు తుపాకులు కాల్చారు. పాత ఆసుపత్రి ప్రాంతంలో నిన్న ఉదయం కర్ఫ్యూను ఉల్లంఘించిన సందర్భముతో ఇద్దరికి గాయాలయినాయి.

శ్రీ ఎస్. వి. చౌదరి (కాంగ్రెస్ సోషలిస్టు పోరం), శ్రీ బాలసుబ్రహ్మణ్యం (ఆంధ్రసేన) శ్రీ దాసరి సత్యనారాయణ (విద్యార్థుల సంఘం)లను ఆంతరంగిక భద్రతా చట్టం కింద మొన్న వేకువ అరెస్టు చేశారు. వారిని వాల్తేరు సెంట్రలు జైలుకు తీసుకువెళ్లారు.

తాలూకా కార్యాలయముపై ఆంధ్ర జెండాను ఆవిష్కరించడానికి ప్రయత్నించిన మహిళా కార్యకర్తలను అరెస్టు చేసి ఏడు రోజులు జైలు శిక్ష విధించారు. అయితే జైలులో ఒక స్త్రీకి మతాచి వచ్చినందున వారిని విడుదల చేశారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా బంద్ జరిగింది. స్త్రీపురుషులు నల్ల బ్యాడ్జీలు ధరించారు. తంతి తపాలా కార్యాలయం కూడా పనిచేయలేదు. నాటి సాయంత్రం మవునంగా పూరేగింపు జరిపారు. 20 సంఘాలవారు ఈ పూరేగింపులో పాల్గొన్నారు. ఆరువేలమందితో పూరేగింపు సాగింది.

శ్రీ కొప్పిడి లింగరాజు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. (స్వ. వి.)



కాకినాడలో ఈ నెల 23 వ తేదీరాత్రి పోలీసుకాల్పులలో గాయపడి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చికిత్సపొందుచున్న శ్రీ యం. శ్రీరాములు. ఈయనకు కాలుపై గాయము తగిలినది. వయస్సు సుమారు 35 సంవత్సరములు.

కాకినాడలో ఈనెల 24 ఉదయము 10 గంటలకు పోలీసు కాల్పులకు గురియై తలపై బలమైన గాయము తగిలి చికిత్సపొందుతున్న శ్రీ డి. చిట్టిబాబు. వయస్సు 17 సంవత్సరములు. యింతవరకు అపస్మారక స్థితిలోవున్నారు.

జనవాక్య సేకరణ

ప్రధానికి 10 మంది లెజిస్లేటర్ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31 : శ్రీయుతులు జి. ఎస్. మేల్కోటు (ఎం. పి) కె. వి. శేషయ్యలు (ఎం. ఎల్. ఎ) ఎస్. జైపాల్‌రెడ్డి ఎం. ఎల్. ఎ జి. వి. సుధాకరరావు (ఎం. ఎల్. సి) ఎస్. వెంకట్రామరెడ్డి (ఎం. ఎల్. సి) పైడి సత్యనారాయణ (ఎం. ఎల్. ఎ) పి. ఉమారెడ్డి (ఎం. ఎల్. ఎ) సయ్యద్‌రహమతుల్లా (ఎం. ఎల్. ఎ) వి. పురుషోత్తమరెడ్డి (ఎం. ఎల్. సి) శ్రీమతి శాంతాబాయి (ఎం. ఎల్. ఎ) ఒక సంయుక్త ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"కాంగ్రెసు పార్టీ సభ్యులుగా మేము, రాష్ట్రాన్ని విభజించాలన్న ప్రజల ప్రతిపాదనను గౌరవిస్తున్నాము. అందువల్ల ఇదివరకటి కార్యం, ప్రాణస్థానం లేకుండా రాష్ట్ర విభజన సమస్యపై ప్రధాని నిర్ణయం తీసుకోవాలి.

"ఉభయ ప్రాంతం శాసన సభ్యులు, పార్టీలలో మెజారిటీ అభిప్రాయం తెలుసుకున్న తర్వాత కూడా రాష్ట్ర విభజనపై మెజారిటీ ప్రజల అభిప్రాయం విషయంలో ప్రధానికి అపోహలేమైనా ఉంటే, ప్రజాస్వామ్య పద్ధతులలో జనవాక్య సేకరణ ద్వారా ప్రజల అభిప్రాయం తెలుసుకోవలసిందిగా మేము ఆమెకు విజ్ఞప్తి చేస్తున్నాము. మేము శాసన సభలలోను, పెక్కు సందర్భాలలోను ప్రధానమంత్రి ఆర్థిక విధానాలకు సంపూర్ణమైన మద్దతు ప్రకటించాము. ముఖ్యంగా భూసంస్కరణలు ఒక సమస్యగా పేర్కొనబడుతున్నవి, ఈ సమస్యపై మేము పూర్తిమద్దతు ప్రకటించాము. ఈ భూసంస్కరణలను శీఘ్రగతిని అమలు జరపాలన్న వాంఛను కూడా వ్యక్తం చేశాము."

కాకినాడలో టెలిఫోన్ టెలిగ్రాఫ్ సౌకర్యాలు సరిగాలేని పరిస్థితి

ఫిబ్రవరి 7 వరకూ 144 సెక్షన్ పొడిగింపు

కాకినాడ, జనవరి 31 : ఈ పట్టణంలో ఫిబ్రవరి 7వ తేదీ వరకు 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను పొడిగించారు. నగరము ప్రశాంతంగా వున్నది. పోస్టాఫీసు మెయిన్ గేటుద్వారా కాకుండా ప్రక్కవరండానుండి పని చేయుచున్నది. టెలిగ్రాఫ్‌ఆఫీసుముందు నుండి పనిచేయుచున్నను మొత్తంమీద విజయవాడ, మద్రాస్, హైద్రాబాద్‌లతోనేవో అన్ని లైన్లు పని చేయకపోవుటవలన ప్రజోపయోగము జరుగుటలేదు. స్టేట్‌మాత్రము టెలిగ్రాఫు మాస్టరుతోనేవో వీలు అయినంతవరకు లైను దొరికినయెడల వెంటనే పంపుటగాని లేదా పోస్టుద్వారాగానే టెలిగ్రాములు అయా కేంద్రములకు పంపించుచున్నారు. కాస్త సందర్భములలో లైను దొరికినను ఆ సమయానికి ఎలక్ట్రిసిటీ లేకపోవుటవలన కూడా కొంత ప్రతిబంధిస జరుగుచున్నది. యికపోతే టెలిఫోను ఎక్చేంజి పరిస్థితికూడా అవస్థితిలో వున్నది. టెలిఫోను ఎక్చేంజి రోజు పనిచేయుచున్నది. కాని హైదరాబాద్, విజయవాడ, సికింద్రాబాద్, మద్రాసు లైనులు దొరకనందువలన అతి కష్టముమీద లైటనింగు కాల్సు కొంతవరకు ప్రెస్ కాల్సును వారు పంపగలుగుచున్నారు. ముఖ్యముగా యిచ్చటివార్తలు వీలుఅయినంత వరకు గమ్యస్థానం చేరవలెను అనే కుతూహలంతో వారు పత్రికా విలేఖరులకు సహకరిస్తూ పుండుటవలన కొంత వరకు అయినను వార్తలు గమ్యస్థానములు చేరుచున్నవి. మొన్న బ్యాంకులు యథావిధిగా పని చేసినవి. 144వ సెక్షను పటిష్టముగా అమలు జరుపుచున్నారు. కాకినాడ నుండి బయలుదేరు అన్ని ట్రాంసులు రద్దు పరచుట వలన రైల్వే స్టేషన్‌ల కాకినాడ టవున్ మరియు పోర్టులు నిర్మానుష్యంగా వున్నవి. ముఖ్యంగా ఈ రెండుస్టేషన్లనుండి రైలు బండ్లు బయలుదేరకపోవుట వలన అచ్చట ప్రత్యేకముగా ప్యాసింజర్సు లుచ్చే కూలీపై ఆధారపడే రైల్వే లైనున్నుడు పోర్టర్సు (కూలీలు) మరియు రిక్షాలవాలు ట్రాఫిక్ వున్న రోజులలో కూడా సామాన్యమాత్రముగా వున్న ఈ పోర్టర్సు పరిస్థితి పూర్తిగా కుంటుపడిపోయినది. సుమారు ముప్పది వందికి పైగా ఈ రెండు స్టేషన్‌లలోను వీరి సంఖ్య వుండును. మరల రైళ్లు బయలుదేరవరకు వీరిని మరొక పనులకు ఉపయోగించుకొని ప్రత్యేకముగా రైల్వేస్టేషన్‌లపై ఆధారపడినవారలను ఆదుకొనుట రైల్వేవారి బాధ్యతగా మేనేజుమెంటు గుర్తించుకోవలసి వుంది.

మొన్న కాకినాడట్టణ జాయింటు ఎక్షన్ కమిటీ సమావేశమై నగరములో పోలీసు కాల్పులను నిరసించారు. మరియు ఈ కాల్పులవలన అమాయకులు అయిన ప్రజలు చనిపోయారుఅని, నిష్పక్షణా రహితముగా పోలీసు న్యాయములో ఎక్కించుకొని వారలను కొట్టుచున్నారుఅని ఆరోపిస్తూ మరియు నిష్పక్షణారహితముగా లాటీచార్జీలను చేయుచున్నందుకు ఈ కమిటీ తీవ్ర నిరసనను వ్యక్తపరిచారు.

ఆదేవిధంగా కాకినాడ పోలీసు కాల్పులపై నిరసన వ్యక్తపరుస్తూ, తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు, పామర్రు నియోజకవర్గపు కాంగ్రెసు శాసన సభ్యురాలు (శ్రీమతి గాదం కమలాదేవి, కొంత మంది విద్యార్థి నాయకులు, జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ హైదర్ రజాను, పోలీసు సూపరింటెండెంటు శ్రీ హనుమంతనాయుడు గార్లను కలసి కాకినాడలో జరిగిన పోలీసు కాల్పులకు, లాటీ చార్జీలకు, అరెస్టులకు తీవ్రనిరసన తెలియజేశారు. మరియు ఉద్యమకారులను 23 సాయంకాలము నుండి 25 వరకు లాకప్‌లో వుంచుటవే కాకుండ నిర్బంధితులను సి. ఆర్. పి. వారు దారుణంగా కొట్టినందున నిరసన తెలిపినట్లుగా శ్రీమతి కమలాదేవి తెలియజేశారు. లాకప్‌లో వున్న వారిని కొట్టుట జరుగదని, జరిగిన ఎడల దర్యాప్తు జరిపించెదమని శ్రీ హనుమంతనాయుడు హామీ యిచ్చినట్లుగా అమె తెలియజేస్తూ కాల్పులపై న్యాయవిచారణ జరిపించవలసిందిగా అమె కోరారు.

—— ——:o:—— ——

పాలకొల్లులో మౌనంగా ఊరేగింపు

పాలకొల్లు, జనవరి 31 : మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ శ్రీ కూరళ్ల సత్యనారాయణ నాయకత్వాన పాలకొల్లు ఆంధ్రసేన నల్ల బ్యాడ్జీలు ధరించి మవునంగా పూరేగింపు జరిపారు. స్టేషన్ సైడా, టెలిపోస్ ఎక్చేంజి ఆఫీసుపైనా నల్ల జెండాలు ఎగురవేసి రెండు నిముషములు మవునముగా అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

పాలకొల్లు బంద్

పాలకొల్లు, జనవరి 31 : పాలకొల్లులో ప్రత్యేక ఆంధ్ర కోరుతూ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. పాలకొల్లు పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఆంధ్ర కోరుతూ యలమంచిలి, దొడ్డిపట్ల, జున్నూరు, వేడంగి, దిగమర్రు, చింతపర్రు, బగ్గేశ్వరం, పల్లపల్లి, దింకలకోడేరు, దగ్గులూరు, బల్లిపాడు, శివదేవునిచిక్కాల, పెనుమర్రు, పాలమర్రు, మారుపేరు, చిటవరం, వీరవాసరం, మొదలగు గ్రామాలలో నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. పాలకొల్లులో కాల్పులలో మరణించిన అమర వీరుడు ఆర్. మాణిక్యరావుకు గ్రామ గ్రామము నుండి జోహారులర్పించారు. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో అసువులుబాసిన పృథివీరుల ఆత్మశాంతికై రిపబ్లిక్ డేను ఇక్కడ గ్రామ ప్రజలు దుర్దినంగా గుర్తించి నల్ల బ్యాడ్జిలతో వూరేగింపు జరిపారు. బంద్ జరిపారు.

—— ——:o:—— ——

రాజోలులో డైనమేట్ల స్వాధీనం

రాజోలు, జనవరి 31 :

రాజోలులో పోలీసులు మూడు గృహాలు సోదా చేసి, 24 డైనమేట్లు, 49 డెటోనేటర్లు, 200 లీటర్ల పెట్రోలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీయుతులు డి. ఆదివారాయణ, జె. సత్యనారాయణ, జి. వీరారావు, ఎం. ఆదిత్యరావు, పి. సత్యనారాయణలను అరెస్టు చేశారు.

25 వ తేదీన రామచంద్రపురంలో అందోళనకారులు సి.టి.ఓ. కార్యాలయం రికార్డులు, ఫర్నిచరు తగలబెట్టారు.

విజయవాడలో శ్రీ శంకరగిరి

1 వ పేజీ తరువాయి

శాంతి నెలకొన్న వెంటనే అన్ని అంశాలపై విశాల ప్రాతిపదికపై చర్చలు జరుగుతాయి అని హామీ యిచ్చిన తరువాత "తన" దాకా ఎందుకు మరెవ్వరూ కూడా యిక్కడెట్టి పోలీసు యివ్వనక్కరలేదని, అన్ని అంశాలు చర్చింపబడతాయి అన్నదే ఖచ్చితమయినమాట అని వివరించారు.

శ్రీయుతులు భాట్టం, మండలి, మిమ్మల్ని వారు ఢిల్లీ వెళ్లే ముందు కలిశారా ? అన్న ప్రశ్నకు 'లేదు' అని జవాబు చెప్పారు.

నిజానికి తాను యీ 'శాంతి పాదయాత్ర' (అయన మాటలలో) మధ్యలో ఒకసారి ఢిల్లీ వెళ్లిరావటానికి కారణం కేవలం సమాచార శాఖ సంప్రదింపులు సంఘసభ్యునికి తన బాధ్యతను నిర్వర్తించి అక్కడ పనా వేళంలో పాల్గొని రావటానికే తప్ప 'వివేదిక' లాంటిది ఎవ్వరికీ యివ్వటానికి కాదేమో అని యీ సందర్భంలో ఆయన వివరించారు.

శ్రీ శంకరగిరి విజయవాడ వస్తూనే ఉత్సాహంగా కనపడ్డారు. నేరుగా కనకదుర్గాలయానికి పోయి దైవదర్శనం చేసుకుని వచ్చారు. కెనాల్ గెస్టు హౌస్‌కు ఒంటిగంటన్నర ప్రాంతంలో వచ్చేసరికి అక్కడ గుంపులుగాని అధికార లనధికార ప్రతినిధుల హడావుడి కాని లేదు. వీలే భరుల బృందం మాత్రం అయనను వెంటనే కలుసుకున్నది. శ్రీ శంకరగిరి తాను మొదట కాకాని ఘాట్‌కు వెళ్లి తన తరపున, తమ తండ్రి గారయిన శ్రీ గిరిగారి "వ్యక్తిగత" హోదా తరపున శ్రద్ధాంజలి ఘటించాలనుకుంటున్నామని చెప్పారు. ప్రక్కనే జిల్లాపరిషత్ గెస్ట్‌హౌస్‌లో గల వీర కాకాని స్మారక మందిరానికి నడిచిపోయి చిత్రాభ్యర్థనలతాంపై పూలమాలవుంచి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ శంకరగిరి తాము గుంటూరు, అక్కడనుంచి ఒంగోలు, తిరుపతి నగరాలకు వెళ్లమన్నారు.

భోగినాటి యాత్ర

భోగి పండుగనాడు ఈ "యాత్ర" తాము ప్రారంభించామని, త్వరలోనే అన్ని నిజాలు అభిప్రాయాలు తెలుసుకుని ముగించి ఢిల్లీకి వెళ్తామని శ్రీ గిరి అన్నారు.

త్రోవలో ప్రజలతో

నేటిఉదయం కారులో హైదరాబాద్‌నుండి వస్తున్నప్పుడుతమకారును ప్రజలుచిల్లకల్లులో ఆపారని అటుతరువాత మరొకచోట కూడా ఆపారని చెప్పారు. శ్రీ గిరి కారు దిగి అక్కడి ప్రజలతో తమ యాత్ర లక్ష్యం వివరించామని, వారు వెంటనే అప్యాయంగా తమతో ముచ్చటించారని చెప్పారు. పది పదకొండు గంటలమధ్య "బంద్" కనుక కారును ప్రజాభీష్టం మేరకు కొంతసేపు ఆపివేశామని, ఒకచోట కుడివేపుగానే పొమ్మని ప్రజలు కోరగా అట్లాగే చేశామని శ్రీ గిరి చెప్పారు.

ఆంధ్ర సోదరులకు నాయకులకు కూడా నన్ను ఆదేశించే హక్కు వున్నది. నేను ఎవ్వరి దగ్గరనుంచి కొన్ని 'ప్రతిపాదనలు' సూచనలు తెచ్చినవాణ్ణి గాను తోటివానిగా అన్ని వివరాలు సేకరించటం నా ధ్యేయం అని ఆయన అన్నారు.

కాకాని బ్రిగేడు

(1 వ పేజీ తరువాయి)

వస్తారు. కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేయడమే అన్నింటికన్న పెద్దత్యాగంగా తాము భావిస్తున్నామని ఆయన తెలిపారు.

కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఈ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పికెటింగ్‌లను ఉద్యమాన్ని మరింత ఉధృతంగా సాగించగలమని అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు చేస్తున్న ప్రకటనలు ప్రజలను మరింత కవ్వించేవిగా వున్నవని శ్రీ కోటేశ్వరరావు అన్నారు. "పులిమీద స్వారీ" వంటి ప్రకటనలు మంచివికావని, ఆయనపదవిహరించిన పులి ఆయన్నే కబలించినదని ఆయన అన్నారు.

ఎన్. జి. వో. లకు సహాయం

హైదరాబాద్‌లో సమ్మె చేస్తున్న ఆంధ్ర ఎన్. జి. వో.ల కోసం ప్రతి జిల్లా నుంచి విరాళాలు పంపడం జరుగుతుందని, గుంటూరు జిల్లా నుంచి 50 వేల రూపాయలు పంపారని, కృష్ణా జిల్లా నుంచి తాము 40 వేల రూపాయలు పంపామని, రెండు రోజుల్లో మరి 20 వేల రూపాయలు పంపుతున్నామని శ్రీ కోటేశ్వరరావు తెలిపారు.

ఈ పత్రికా గోష్ఠిలో శ్రీ మూర్తిరాజా శ్రీ పిన్నమనేనితోపాటు శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ చనుమోలు వెంకట్రావు, పొడుగు వెంకట్రావు, పిడికిటి మాధవరావు, పండూసాహెబ్, అంపాటి శివాజి పాల్గొన్నారు.

కర్ఫ్యూ పేరుతో జారీఅయిన ఉత్తర్వులు చట్టవిరుద్ధం

ఆంధ్ర న్యాయవాదుల కేంద్ర కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుని స్పష్టీకరణ

కాకినాడ, జనవరి 31: సైనిక శాసనం క్రింద లేదా దేశరక్షణ నిబంధనం క్రింద మాత్రమే కర్ఫ్యూ విధించే వీలు ఉన్నదనీ, ఆంధ్రప్రాంతంలోని వివిధ చోట్ల ఇప్పుడు కర్ఫ్యూ పేరుతో చలామణి అవుతున్నది శిక్షాస్మృతి 144వ సెక్షన్‌క్రింద సివిల్ అధికారులు జారీచేసిన ఉత్తర్వులు మాత్రమేనని ఆంధ్ర న్యాయవాదుల కేంద్ర కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. శాస్త్రి ఒక ప్రకటనలో తెల్పారు.

"ఈ పరిస్థితులలో కేంద్ర రిజర్వు పోలీసుల చర్యలు స్పష్టంగా చట్టవిరుద్ధమైనవే కాక, చట్టం దృష్టిలో నేరాలు కూడాను" అని ఆయన తెల్పారు.

"విశాఖపట్టణంలోని సీనియర్ న్యాయవాదులను నేను సంప్రదించాను. ఆ జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసినట్లుగా చెప్పబడుతున్న కర్ఫ్యూ ఉత్తర్వును గూర్చి వారు (విశాఖ న్యాయవాదులు) ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఆయన జారీచేసినది శిక్షాస్మృతి 144వ సెక్షన్ క్రింద ఉత్తర్వులిచ్చు మరేమీ కాదు. ఇక్కడకు తిరిగి వచ్చినతరువాత సెలవు ఉదయం నేను స్థానిక రిజిస్ట్రార్ డివిజనల్ ఆఫీసర్‌ను కూడా అడిగి తెలుసుకున్నాను. యిక్కడ కర్ఫ్యూ ఉత్తర్వుగా జారీచేయబడినది శిక్షాస్మృతి 144 సెక్షన్ క్రింద జారీఅయిన ఉత్తర్వు మాత్రమే. అయినప్పటికీ కర్ఫ్యూ పేరుతో కేంద్ర రిజర్వు పోలీసులు విచక్షణారహితంగా అమాయకులైన ప్రజలను కొడుతూ అనేక అత్యాచారాలు జరుపుతున్నారు. పోలీసుల కాల్పులు జరిపిన వివిధ చోట్ల శిక్షాస్మృతి 144 సెక్షన్ క్రింద జారీచేసిన ఉత్తర్వులలో నాన్నవంగా ఉన్న అంశాలు ఏమిటో చెప్పడి కాలేదు. న్యాయవాదుల సంఘాల పంచే బాధ్యతగల సంస్థలకు సైతం ఆ ఉత్తర్వుల నకళ్లను ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. శిక్షాస్మృతి 144 సెక్షన్ క్రింద జారీ చేయబడిన ఉత్తర్వులు దిక్కరించబడినట్లయితే, శిక్షాస్మృతి 188 సెక్షన్ క్రింద మాత్రమే అధికారులు చర్య తీసుకోవచ్చు. అట్లా కాక పోలీసులు వెంటబడి తరుముతూ, ప్రజలను వీధులలో కొట్టడం చట్టవిరుద్ధం. ఈ చర్యను సముచితమైన న్యాయస్థానంలో సవాలుచేయవలసి ఉన్నది" అని శ్రీ శాస్త్రి వివరించారు.

విజయవాడ, జనవరి 31: ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు అయిన న్యాయవాదులు శ్రీయుతులు జాఫరుల్లా, కర్ణాటి రామమోహనరావులను హైకోర్టు ఉత్తర్వులపై విడుదల చేసినట్లు ఇక్కడ విజయవాడ బార్ అసోసియేషన్ కార్యదర్శి చెప్పారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో అరెస్టు అయిన వీరిలో శ్రీ జాఫరుల్లా పట్టణాభిమానిగా లీగ్ అధ్యక్షులు.

ఇప్పుడప్పుడేమరో బిడ్డ వద్దనుకునే పురుషునికి...

మీకు కావాలనుకునేవరకు ఉరో బిడ్డ కలుగకుండా వాయిదా వేసుకునేందుకు కర్ఫ్యూకు సులువయిన మార్గం ఒకటుంది. నిరోధ్‌లో మీకు దానిని పొందిన తప్పు. డాక్టరు పద్ధతుగాని. చికిత్సాలయానికిగాని వెళ్లనవసరం లేకుండా గర్భనిరోధంలో ఉపయోగించడానికి అది సురక్షితమయిన, సులువయిన రక్షణ తొడుగు. కుటుంబ నియంత్రణలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజామోదం పొందిన ఈ పాదరసం తరతరాలనుండి వాడుకున్నది. మీ కుటుంబ జీవితంకూడా మరింత సంతోషకరమవుతుంది. మీ ప్రతిబిడ్డకు మీరు ఇవ్వదలచినవన్నీ ఇవ్వటానికి మీకు అనుకూలంగా ఉంటుంది. అందువలన ఆలోచించండి. పరోబిడ్డ కావాలను ఉనేవరకు నిరోధ్ వాడండి. ప్రభుత్వ సబ్సిడీతో అన్నిచోట్లా 15 పైసలకు 3 వంతున ఇవి లభ్యమవుతాయి.

davp 71/131

ఇపుడు దేశంలోకంతటికి
ఎక్కువ ఎగుమతి చేయబడుతున్న
ఎన్‌జిఇఎఫ్ మోటార్లు మీకు
సులభంగా దొరుకుతున్నాయ్!
రైతు దేశానికి వెన్నెముక. అతను దేశానికి అన్నదాత.
అతనికి అధిక ఆహారోత్పత్తికి అంతర్జాతీయ
నాణ్యతతో విదేశాలలోకూడా వాడబడుతూ
ప్రశంసలందుకుంటున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లు కావాలి.
ఎగుమతి చేయబడు ఎన్‌జిఇఎఫ్ మోటార్లకు
దేశంలో సరఫరా చేయబడుతున్న ఎన్‌జిఇఎఫ్
మోటార్లకు సమంతైనా నాణ్యతలో భేదంలేదు.
ఎన్‌జిఇఎఫ్ మోటార్లు నిర్విరామంగా
నిరాఘాటంగా చిరకాలం పని చేస్తాయి.
అవి పంపులకు శ్రేష్ఠమైనవి. అందుకే
ఎన్‌జిఇఎఫ్ మోటారు రైతుకు
అత్యమిత్రుడు.
NGEF
NGEF LTD
AEG West Germany
ఎన్‌జిఇఎఫ్
ఎఇజి
హెడ్ ఆఫీసు : పోస్టుబాక్స్ 3876, బెంగుళూరు-560038
ఫ్యాక్టరీ : వైయ్యప్పనహళ్లి బెంగుళూరు-560066
ఎక్స్‌పోర్టు డిపార్టుమెంట్ : పోస్టుబాక్స్ 6794, బెంగుళూరు-560002
ప్రాజెక్టు డిపార్టుమెంట్ : పోస్టుబాక్స్ 3876, బెంగుళూరు-560038
సేల్స్ ఆఫీసులు : పోస్టుబాక్స్ 6279, బొంబాయి-11; పోస్టుబాక్స్ 633, న్యూ ఢిల్లీ-1;
పోస్టుబాక్స్ 6832, బెంగుళూరు-2; పోస్టుబాక్స్ 762, మద్రాసు-8; పోస్టుబాక్స్ 9122, కలకత్తా-16.
AIYAR8-NGEF-705 TEL
తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, పాండిచేరిలలో గుర్తింపబడి

శ్రద్ధాంజలి

అకాలమరణం పొందిన S.V.S. ఫిల్మ్స్ అధినేత, విజయవాడ లక్ష్మీటాకీస్ పార్టనర్, సహృదయులు అయిన

మిద్దె జగన్నాథరావు గారికి మా వినయపూర్వకశ్రద్ధాంజలి.

ఇట్లు, యాజమాన్యం - సిబ్బంది

* తారకరామా ఫిలింస్
* తారకరామా ఎడ్వర్టయిజర్స్
* తారకరామా ఫైనాన్స్ కార్పొరేషన్

464 నాన్ కోకింగ్ బొగ్గు గనుల స్వాధీనం

రాష్ట్రపతిచే ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, జనవరి 31: రాష్ట్రపతి నిన్న జారీచేసిన ఒక ఆర్డినెన్స్ క్రింద 464 నాన్ కోకింగ్ బొగ్గుగనుల మేనేజిమెంట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఉత్తరోత్తరా వీటిని జాతీయం చేస్తారు.

ప్రభుత్వం నిన్న తీసుకున్న చర్య అనంతరం బొగ్గుగనుల పరిశ్రమ యావత్తు ప్రభుత్వరంగం క్రిందకు వచ్చింది. గత సంవత్సరం 214 కోకింగ్ బొగ్గుగనులను జాతీయం చేయడం జరిగింది.

ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా బొగ్గుగనుల పరిశ్రమను సమన్వితపద్ధతిలో అభివృద్ధి పరచేందుకే ఈ చర్య తీసుకోవడం జరిగిందన్నారు.

మన విద్యుత్ కేంద్రాలకు, ఉక్కు కర్మాగారాలకు, దాదాపు అన్ని పరిశ్రమలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు బొగ్గు ఉత్పత్తిని అధికం చేయడానికి పూర్తిగా సహకరించవలసిందని అన్ని పార్టీలకు చెందిన కార్మిక సంఘాలకు శ్రీ కుమారమంగళం విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రివర్గ సమావేశానంతరం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు. గత నాలుగు సంవత్సరాలలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేసిన వెలను పరిగణనలోకి తీసుకుని, ఆ ఉత్పత్తిపై టన్నుకు 20 పైసలు చొప్పున ప్రైవేట్ బొగ్గుగనుల యజమానులకు నష్టపరిహారం చెల్లిస్తారు.

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. జి. కుమారమంగళం బొగ్గుగనుల సంస్థ కస్టోడియన్ — జనరల్‌గా నియుక్తులయ్యారు. ఆర్డినెన్స్ వర్తించే నాన్—కోకింగ్ బొగ్గుగనులు ఈ సంస్థ యాజమాన్యంక్రిందకు వస్తాయి,

గుడివాడలో గోనె సంచులకు నిప్పు

గుడివాడ, జనవరి 31: గుడివాడ వ్యవసాయ శాఖ డివిజన్ స్టేటరు ఆఫీసువరండాలోనే ఎక్కువ సంఖ్యలో ఉన్న ఖాళీ గోనె సంచులకు కొందరు వ్యక్తులు నిప్పుపెట్టారు. గుడివాడ అగ్నిమాపకదళంవారు ఆ మంటలను అదుపులోకి తెచ్చి ఆర్పివేశారు.

కాగడాల ఊరేగింపు

మొన్న రాత్రి సుమారు 500 మంది ఆంధ్రసేన సభ్యులు గుడివాడ పట్టణ పురవీధులలో కాగడాల వూరేగింపు బ్రహ్మాండంగా జరిపారు. ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా క్రమశిక్షణతో వూరేగింపు నిర్వహించారు.

హనుమాన్ జంక్షన్‌లో ప్రాంతీయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన గుడివాడ ఎన్. జి.ఒ. లు పరిష్కారం అను నాటకమును హనుమాన్ జంక్షన్‌లో ప్రదర్శించారు.

శ్రీయుతులు కటారి సత్యనారాయణరావు ఎం. ఎల్. ఎ., ఎన్.జి.ఒ.ల అధ్యక్షుడు ఎ. వి. సుబ్బారెడ్డి, బి. హెచ్. యు. భాస్కర శర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

రౌండ్ టేబిల్ చర్చలవల్ల ప్రయోజనం ఏమీ లేదు

ముందు ప్రత్యేక రాష్ట్రానికి సమ్మతించాలని

రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ నాయకుల ప్రకటన

గుడివాడ, జనవరి 31: ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ప్రధానమంత్రి సూత్రప్రాయంగా ప్రకటిస్తే కేంద్రంతో చర్చలకు దిగాలని, లేనిచో ఆ చర్చలు నిష్ప్రయోజనమని ఆంధ్రరాష్ట్ర సంస్థా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. సి. వి. ఎల్. నరసింహారావు ఆంధ్రరాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. కృష్ణారావు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టీకరించారు.

రవుండ్ టేబుల్ చర్చలవల్ల పార్లమెంటు సభ్యులు శ్రీ శంకరగిరితో చర్చలవల్ల ఒరిగేది ఏమీలేదని అన్నారు.

చర్చలు అనే సాకుతో ఢిల్లీనుంచి వచ్చే కేంద్రప్రభుత్వ ప్రతినిధివర్గాల వల్ల కాలయాపన జరిగి ఉద్యమం బలహీనపడే అవకాశం ఉన్నదని వారు హెచ్చరించారు.

వీరు కొత్త కాంగ్రెసుతో సహా అన్ని పార్టీలకు ఒక విజ్ఞప్తి చేస్తూ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ విభజనకు అంగీకరిస్తే గాని వ్యర్థమైన చర్చలకు దిగవద్దని కేంద్రం పంపే ప్రతినిధివర్గాలను తిరస్కరించవలసిందిగా కోరారు.

ఆ చర్చలు ఎటువంటి సత్ఫలితాలు ఇవ్వవన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఇవ్వడంలో తాత్సారం చేస్తూ కేంద్రం నియంతృత్వంగా వ్యవహరిస్తే, ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రమై త్వరలోనే ఆంధ్రులు విజయం సాధించగలరని తమ మనోనిశ్చయాన్ని [illegible] ఆంధ్ర రాష్ట్ర సంస్థా కాంగ్రెసు కార్యవర్గం ప్రస్తుత పరిస్థితులపై ఆంధ్ర ప్రదేశ్‌ను [illegible] కోరుతూ తమ సంతకాలతో పెట్టడిస్తూ కేంద్రంతో చర్చలు చేయవలసివస్తే జైళ్లలో ఉన్న డిటెన్యూలను ముందు విడుదల చేయాలన్నారు. పోలీసు కాల్పులలో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు తమ సంతాపాన్ని వెల్లడిస్తూ ఆంధ్రలో ప్రశాంతత ఏర్పడాలంటే పి. ఎల్. పి. వి. సైన్యాన్ని ఆంధ్ర నుంచి సంపించి వేయాలన్నారు.

బంటువిల్లిలో సభ

గుడివాడ, జనవరి 31— బంటువిల్లి గ్రామం సర్పంచ్ శ్రీ పంచకర్ల కుటుంబరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు కటారి సత్యనారాయణరావు ఎం. ఎల్. ఎ., పి. పమిడేశ్వరరావు ఎం. ఎల్.ఎ., గంటా కృష్ణమూర్తి ఎం. ఎల్. సి., తూర్పు కృష్ణాజిల్లా ఎన్. జి. ఒ. ల ప్రెసిడెంటు ఎన్. వి. అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ దమననీతిని హింసాయుత విధానాన్ని గర్హించారు. కేంద్రప్రభుత్వ విధానము ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుతెచ్చే విధంగా ఉన్నదన్నారు. ముక్కోటి ఆంధ్రుల ఏకైక లక్ష్యమైన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ఏర్పాటుచేసి రాష్ట్రంలో ప్రజాజీవనాన్ని ఉద్ధరించాలన్నారు. వంద్రదింపుల పేరిట జాప్యం చేసే విధానానికి స్వస్తి చెప్పాలన్నారు. శ్రీ ఎస్. వెంకటరంగారావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ప్రకటన

పోస్టల్ సౌకర్యములు సరిగా లేనందువల్ల ఫిబ్రవరి నెల తాలూకు ఇంటిమేషన్ కార్డులు, విజయవాడ, గుంటూరు మరియు విశాఖపట్నం బాంచీల నుండి పంపలేకపోయినాము కావున సభ్యులెల్లరూ తమ తమ వాయిదా మొత్తములను ఆఫీసుకు వచ్చి తెలిసికొని ఈ నెల ౨౨ తేదీలోగా చెల్లించవలసినదిగా కోరుతున్నాము ఈ అసౌకర్యము కలిగినందులకు విచారించుచున్నాము

*

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్

విజయవాడ — గుంటూరు — విశాఖపట్నం.

అన్ని తల నూనెలు మీ కేశములను దువ్వినవి దువ్వినట్లు ఉంచుతాయి, కాని

స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

ఒత్తుగా, నిగనిగలాడే మరియు ఆరోగ్యమైన కేశములను మీకు కలిగిస్తుంది, కేశములు దువ్వినవి దువ్వినట్లు ఉంచుతుందని వేరే చెప్పాలా!

అందువలనే ప్రతి ఏడూ ఎక్కువ కుటుంబములు సువాసనగల స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ వాడుటను ప్రారంభిస్తున్నాయి!

Shilpi-HPMA-37/72 TL

త్రివేణి పిక్చర్స్ సమర్పణ

బడిపంతులు



నిర్మాత: పి.పేరయ్య దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి

పూర్ణాంరీజ్

నేడే విడుదల

లక్ష్మీ ఆర్ట్స్

పంజరంతో పసిపాప

దర్శకత్వం నిర్మాత: గిడుతూరి సూర్యం

మాటలు: దాసరి నారాయణరావు

సంగీతం: ఎస్. హనుమంతరావు

కెమెరా: పి. దేవరాజ్

కూర్పు: కందస్వామి

"తెనాలి ... రత్నాటాకీస్" లో ఫిబ్రవరి 1,2,3,4 తారీఖులలో ఉదయం ఆటలు మాత్రమే ప్రదర్శింపబడును

ఆంధ్ర... శ్రీ కళ్యాణి పిక్చర్స్
నైజాం-మైసూరు... సముద్రా మూవీస్
రాయలసీమ... వెంకటేశ్వర ఫిలింస్ (బళ్లారి)

VIJAYA